# చిరుధాన్యాలు దివ్య ఔషధం

ప్రాచీన పంటలకు పెరిగిన డిమాండ్ -తక్కువ పెట్టుబడి అధిక ఆదాయం

వర్షాభావ పరిస్థితిలకు తట్టుకునే గుణం -చిరుధాన్యాలే సిరిసంపదలకు మూలం

తెగుళ్ల సమస్య దూరం, తగ్గిన భారం -ప్రభుత్వం ఆదరిస్తే భారీ స్థాయిలో సాగు

వాణిజ్య పంటలతో సమానంగా ప్రోత్సాహం అవసరం







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు ఆగస్టు26**

మిల్లెట్ డైట్... ఈ మధ్యకాలంలో ఈ పదం బాగా ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత, వ్యాధుల నివారణకు ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయాలు వివరిస్తూ బాగా ప్రాచుర్యం చేస్తున్నాయి. చిరుధాన్యాలలో ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీంతో వ్యాధులకు చిరుధాన్యాలు దివ్య ఔషధం అని చెప్పవచ్చు. ఇందులో ఫాస్పరస్ కాల్షియం సైతం ఎక్కువగా ఉంటాయి. ప్రాచీన కాలంలో వీటిని ఎక్కువగా వినియోగించేవారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా పుణ్యమా అని జనాలకు ఆరోగ్యంపై గత ఐదేళ్లుగా మరింత శ్రద్ధ పెరిగిందని భావించవచ్చు. ప్రస్తుతం హెల్తీ డైట్ అంటే మిల్లెట్స్ అనేంతగా జనాల్లో ప్రాచుర్యం పొందింది.

**చిరుధాన్యాల ప్రాధాన్యత...:** చిరుధాన్యాలు లేదా తృణధాన్యాలు ఆహార ధాన్యాలలో చిన్న గింజ కలిగిన గడ్డి జాతి పంటలు. వీటిని ప్రపంచవ్యాప్తంగా ఆహారం కోసం, పశుగ్రాసం కోసం పెంచుతున్నారు. ఇవి ఒక శాస్త్ర విభాగం కాదు. వీటి సామాన్య లక్షణం చిన్న విత్తనాన్ని కలిగి ఉండడం మాత్రమే. ఇవి నీరు తక్కువగా ఉండే మెట్ట ప్రాంతాలలో పండించే పంటలు. పేద దేశాలు, అభివృద్ధి చెందే దేశ ప్రజల ఆహారపు అవసరాన్ని తీరుస్తాయని భావించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యతను అనుసరించి ముఖ్యమైన జాతులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరిగెలు, రాగులు, అంటుకొర్రలు, సామలు, ఊదలు ఇలా అనేక చిరుధాన్యాలు ప్రాచీన కాలం నుంచి మానవ పరిణామ క్రమంలో ప్రముఖపాత్ర పోషించాయి. వర్షాబావ, ఎడారి ప్రాంతాల్లో ఈ ధాన్యాలు మానవులకు పశువులకు ముఖ్య ఆహారం.భారతదేశంలో జొన్నలు, సజ్జలు, రాగులు, వరికెలు ఈనాటికి వాడుకలో ఉన్నాయి. ఈ ధాన్యాలను ప్రాంత ఆహార అలవాటులను బట్టి జావగాను, రొట్టేగాను, లేదా సంకటిగాను వాడుతుంటారు. ఈ ధాన్యాల గడ్డి పశుగ్రాసంగా పనికి వస్తుంది. ఆధునిక యుగంలో తృణధాన్యాల వాడుక తగ్గినప్పటికీ, ప్రస్తుతం వీటి వాడుక మళ్ళీ పెరగడం జరుగుతోంది.

**పోషక విలువలు...:** ఆధునిక యుగములో ప్రాచీన యుగంలోని పంటల ప్రాముఖ్యత పెరగడం హర్షనీయం. ప్రధానంగా చిరుధాన్యాలలో పోషక విలువలలో దాదాపు గోధుమలతో సరితూగుతాయి. మాంసకృత్తులు దాదాపుగా 10 శాతం, బరువును కలిగి ఉంటాయి. విటమిన్ బి12, బి17,బి6 కూడా ఎక్కువ శాతం ఉంటాయి. ఎక్కువ పీచు పదార్థాలు కలిగి ఉంటాయి. కాబట్టి చిరుధాన్యాలు అరుగుదలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచివి. అంతేగాక చిరుధా న్యాలలో పిల్లలకు, వృద్ధులకు అవసరమయ్యే పోషకాలు అధికంగా ఉండడం చేత భారతదేశంలో వీటి వాడకం అధికంగా ఉంటోంది.

**జిల్లాకు అనువైన పంటలు...:** తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగు అణువుగా ఉంటాయనే అభిప్రాయం జిల్లా ప్రజలలో ఉందని చెప్పవచ్చు. ప్రధాన నిత్యం వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొనే ప్రకాశం జిల్లాలో చిరుధాన్యాల సాగు వలన రైతాంగం నష్టాన్ని భరించే పరిస్థితి లో లేరని చెప్పవచ్చు. కావున తక్కువ వర్షపాతంలో సైతం చిరుధాన్యాల సాగు ఆశాజనకంగా ఉంటుంది. పైగా తెగుళ్ళ సమస్య తక్కువగా ఉండటమే కాకుండా కూలీల భారం సమస్య కూడా చాలావరకు ఉండదని చెప్పవచ్చు. సేంద్రియ ఎరువుల వాడకం వలన సాధ్యమైనంత వరకు కలుపు మొక్కలు ఉండే పరిస్థితి లేదు. ఫలితంగా కూలీల భారం కూడా చాలావరకుఉండదు. తక్కువ వర్షపాతాన్ని తట్టుకొని కూడా చిరుధాన్యాల పంటల సాగు చేసుకోవచ్చు. ఇదే సందర్భంలో ఎక్కడ సాగు విస్తీర్ణానికి సుమారు 15000 నుంచి 20 వేల వరకు మాత్రమే ఖర్చు పంట దిగుబడి ఆశించిన స్థాయిలో వచ్చిందంటే 40 నుంచి 50 వేల వరకు ఎకరాకు లాభం చేకూరే అవకాశం ఉంది. ప్రస్తుతం చిరుధాన్యాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే. కానీ ప్రభుత్వం వాణిజ్య పంటలకు మాత్రమే ఇన్పుట్ సబ్సిడీ చెల్లిస్తుందని, దీంతో రైతులు చిరుధాన్యాల పంటల సాగుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. కావున ప్రభుత్వం ఈ విషయంలో కొన్ని సడలింపులు చేస్తూ చిరుధాన్యాల పంటల సాగుకు సైతం ప్రభుత్వ పరంగా సబ్సిడీలు అదేవిధంగా ఇన్పుట్ సబ్సిడీ వంటి సౌకర్యం కల్పిస్తే రైతులు విరివిగా చిరుధాన్యాల పంటల సాగు చేసే అవకాశం ఉంది.మరి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి చిరుధా న్యాల పంటల సాగుకు రైతులకు తగిన ప్రోత్సాహం అందించి జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగుకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేయాలని ఆశిద్దాం.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

# ప్రభుత్వాలు ఎన్ని మారినా గుడ్లూరు మెయిన్ రోడ్ విస్తరణ జరగదా...!

ఆక్రమణలు తొలగించరా? -ప్రజలు ఇక్కట్ల పాలు కావాల్సిందేనా?

రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణ చేపట్టాలి

నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు అయినా పట్టించుకోవాలి

సీపీఎం గుడ్లూరు కమిటీ డిమాండ్



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్ట్ 26**

ఆ రోడ్డులో ప్రయాణం నరకప్రాయం. ముఖ్యంగా ఉదయం సాయంత్రం వేళలలో ఈ రోడ్డులో ప్రయాణించాలంటే పెద్ద యుద్ధమే చేయాలి వాహనదారులు. ఈ రహదారి ఆక్రమణ, ఇష్టానుసారం దుకాణాల ముందు వాహనాల పార్కింగ్, దీనికి తోడు ఇది వ్యాపార రద్దీ ప్రాంతం కావడం, పంచాయితీ అధికారులు కానీ, ట్రాఫిక్ ను నియంత్రించవలసిన పోలీసులు గానీ ఇటువైపు దృష్టి పెట్టకపోవడం ప్రజలకు శాపంగా మారినది. గుడ్లూరు బస్టాండ్ సెంటర్ నుండి ఆర్య వైశ్య కళ్యాణ మండపం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్డు విస్తరణ చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని సీపీఎం గుడ్లూరు మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సీపీఎం పార్టీ శాఖ సమావేశం, సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన సోమవారం మండల కేంద్రమైన గుడ్లూరులో జరిగింది. ప్రభుత్వాలు ఎన్ని మారినా, ఎంతమంది సర్పంచులు శాసనసభ్యులు మారినా, గుడ్లూరు మెయిన్ రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెత గుర్తుకు వస్తుందని సిపిఎం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇక్కట్లుడఆక్రమణ దారులకు బొబ్బట్లు పంచి పెట్టినట్లు ఉందని సిపిఎం నేతలు ఎద్దేవా చేసారు. ఈ బజార్ లోనే నిరంతరం అధిక సంఖ్యలో వ్యాపార లావాదేవీలు జరుగుతూ ఉంటాయి. అనేక గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డు నుండే మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. గుడ్లూరు గ్రామ ప్రజలు నిరంతరం పశువుల మేత కోసం, మరియు పశువులు రాకపోకలు విరివిగా జరుగుతుంటాయి. ద్విచక్ర వాహనాలు నిరంతరం ఈ రహదారి గుండా శరవేగంతో వెళుతూ ఉంటాయి. ఈ చిన్న రహదారిలో ఎదురుగా ఉన్న ఎరువుల కొట్ల దగ్గర లోడింగ్ అన్లోడింగ్ చేయటానికి లారీలు ట్రాక్టర్లు గంటల కొలది నిలబడడం వలన ప్రజల యొక్క అవస్థలు వర్ణనాతీతం. ఈ రోడ్డు పంచాయతీరాజ్ ఆధీనంలో ఉంది. వాళ్లు ఎప్పుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర రెడ్డి ఆక్రమణలు తొలగించమని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పురమాయించినా కూడా స్పందన లేదు. ఎక్కడ ఓట్లు పోతాయో అనే భయంతో ఈ రహదారి విస్తరణకు ఏ ఒక్కరూ మొగ్గు చూపడం లేదు. ప్రజలు ఏమై పోయినా పర్వాలేదు, మాకు మాత్రం పదవులే ముఖ్యం అనే ధోరణిలో ఉన్నారు పాలకవర్గాల వారు. ఒక ప్రజా ప్రతినిధి కాలంలో దీనిలో జోక్యం చేసుకొని, ఆక్రమణలు తొలగించకపోగా, ఒక పెద్ద కాలువ పక్కన, మరొక చిన్న కాలువ నిర్మాణం చేపట్టి, ఆక్రమణదారులకు లైసెన్స్ ఇచ్చినట్లు అయింది. ప్రస్తుత స్థానిక ప్రజా ప్రతినిధి దాని జోలికి పోలేదు. అధికారుల అలసత్వం, ప్రజా ప్రతినిధుల ఓట్ల భయం వలన, రోడ్డు మొత్తం ఆక్రమనలతో మూసుకుపోయి, ప్రజల రాకపోకలకు, తీవ్ర అంతరాయం కలుగుతుందని సిపిఎం గుడ్లూరు కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. రెండు ఎరువుల కొట్ల వలన బస్టాండ్ టర్నింగ్ పాయింట్ డౌన్ గా ఉన్నందున, మోటార్ బైకుల, ప్రమాదాలు కోకొల్లలు గా జరిగాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యంగా ఉండాలన్నా, యాక్సిడెంట్లను నివారించాలన్న, రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా, ఆక్రమణలు తొలగించాలి. ఆ తర్వాత రోడ్డు విస్తరణ చేపట్టాలి. ఓట్లు పోతాయి అని చూస్తే మొదటికే మోసం వస్తుంది. నూతనంగా ఎన్నికైన యువ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు మేలు చేయాలి అనే లక్ష్యంతో రాజకీయ ప్రవేశం చేశారు. ప్రజలు కూడా ఎంతో ఆశతో ఆయనను గెలిపించుకున్నారు. వెంటనే గుడ్లూరుపై తన దృష్టిని కేంద్రీకరించి, ప్రజల సౌకర్యార్థం, మెయిన్ బజార్లో ఆక్రమాలు తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జీ.వెంకటేశ్వర్లు, గుడ్లూరు శాఖ కార్యదర్సులు, కొట్టే వెంకయ్య, జి.స్టాలిన్, సిపిఎం నేతలు, దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, నేలటూరి తిరుపాలు, ఎస్.కె.ఖాదర్ భాషా, పొట్లూరి రామ చంద్రయ్య, రాపూరి మాల్యాద్రి, దాసరి సీతారాం తదితరులు డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ నిషేధమెక్కడ...?

పట్టణంలో విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం

ఎక్కడికక్కడ పేరుకుపోతున్న కవర్లు -ప్రజల్లో కానరాని అవగాహన

దుకాణాలపై తగ్గిన దాడులు -చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

ప్లాస్టిక్ నిషేధం ప్రకటనలకే పరిమితమైంది. ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా ప్లాస్టిక్ వినియోగం ఎక్కడికక్కడ యదేచ్చగా సాగు తోంది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు అని తెలిసినా పట్టించుకునే నాథులే కరువయ్యారు. అధికార యంత్రాంగం నామ మాత్ర తనిఖీలతో సరి పెట్టేస్తోంది. దీంతో ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతోంది. కందుకూరు పట్టణంలో ప్లాస్టిక్ విని యోగం విపరీతంగా పెరిగిపోయింది. పట్టణంలో ఎక్కడ చూసిన పాలిథిన్ కవర్లు దర్శనమిస్తున్నాయి. కూరగాయలు, సరకులు, పండ్లు, పాలు,ఇతర నిత్యావసర సరకులన్నీ ఈ క్యారీ బ్యాగుల్లోనే తీసుకువెళ్లడం ప్రజలకు అలవాటైపోయింది.



**ఎక్కడికక్కడే దర్శనం...:** కందుకూరు నియోజకవర్గం లో పట్టణంతోపాటు ఐదు మండలాలు ఉన్నాయి. జనాభా సుమారు మూడు లక్షల పైనే ఉన్నారు. ప్రతి రోజు పారిశుధ్య సిబ్బంది చెత్తను సేకరిస్తున్నారు. వీటిలో మూడు నుంచి నాలుగు ఉన్నుల వరకూ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వస్తున్నాయి. చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో పర్యావరణానికి పెనుముపు వాటిల్లనుంది. పట్టణంలో ఎక్కడా వీటి వినియోగం ఆగిన దాఖలాలు లేవు. పట్టణంలో పాతి థిన్ క్యారీ బ్యాగ్లు, గ్లాసులు, ప్లేట్లు విక్రయించే ప్లాస్టిక్ దుకాణాలు పెద్ద ఎత్తునే ఉన్నాయి. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో యధావిధిగా వ్యాపారాలు సాగించుకుంటున్నారు. కందుకూరు పట్టణంలో గతంలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు విక్రయిస్తే అవరాధ రుసుం వసూలు చేస్తామని హదావుడి చేశారు. వ్యాపారులు కూడా వాటిని విక్రయించేందుకు భయపడేవారు. గత కొన్ని రోజులుగా తనిఖీలు చేయకపోవడంతో ప్లాస్టిక్ కవర్లు విచ్చిలవిడిగా దర్శ నమిస్తున్నాయి.

**పారిశుధ్య సమస్యలు...:** క్యారీ బ్యాగులను వినియోగించి వాటిని



విచక్షణా రహీతంగా రోడ్లపై పడవేస్తున్నారు. అవి మురు గుకాలువల్లో పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డు పడుతున్నాయి. దీంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారవుతోంది. ప్రజలు పాలిథిన్ కవర్లలో ఆహార పదార్థాలు తీసుకుని తినడం తరువాత వాటిని రోడ్లపై పడవేస్తుండడంతో మూగజీవాలు వాటిని తిని ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నాయి. అధికారులు ఆకస్మిక తనిఖీ చేయకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా కవర్లు విక్రయిస్తున్నారు. కందుకూరు పట్టణంలో చాలా వరకూ నిషేధిత ప్లాస్టిక్ వాటర్ ప్యాకెట్లు తయారు చేసి విక్రయిస్తున్నారు. ప్రతిరోజు ఆటోల్లో తీసుకెళ్లి వివిధ దుకాణాలు విక్రయిస్తున్నారు. అయినప్పటికీ అధికారులెవ్వరూ వారిపై చర్యలు తీసుకోవడం లేదు బ్రాందీషాపులు సమీపంలో బ్రాందీషాపులు సమీపంలో ఉన్న చిన్న దుకాణాల్లో మరీ ఎక్కువగా ప్లాస్టిక్ గ్లాసులు విక్రయిస్తున్నారు. దీంతో మద్యం బాబులు మద్యం సేవించి వాటిని రోడ్లపైనే వేస్తున్నారు. దీంతో సమీపంలో గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ గ్లాసులు పేరుకుపోతున్నాయి. అందరూ చూస్తుండగానే వాటిని విక్రయిస్తున్నారు. కానీ అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మదర్ థెరిస్సా ఎంతో మహోన్నతమైన వ్యక్తి

## కనిగిరిలో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు







**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 26**

మదర్ థెరిస్సా ఎంతో మహోన్నతమైన వ్యక్తి అని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఇస్కాన్ టెంపుల్ డైరెక్టర్ గుత్తి శ్రీధర్ అన్నారు. సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఇస్కాన్ టెంపుల్ డైరెక్టర్ గుత్తి శ్రీధర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసిన విశ్వమాత మదర్ థెరిస్సా అని, తన సేవలు ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తిని, పేదల కోసం తోటి వారికి సహాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగము చేసిన వ్యక్తి మదర్ థెరిస్సా అని వారు కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అబ్దుల్ కలాం వైద్య బృందం, మదర్ సేవా సమితి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు, మాజీ కో ఆప్షన్ నెంబర్ పీర్ల మస్తాన్ వలీ ఆర్థిక సహకారంతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేలో పనిచేసే నర్సులకు, మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన డస్ట్ బిన్స్ పంపిణీ చేసినారు. మదర్ థెరిస్సా జయంతి వేడుకలు మదర్ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు యస్ఎన్ రసూల్, అరుణోదర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, దాసరి మురళి, ఈర్ల విజయరామ రాజు, చెరుకూరి చిన్న కాశయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు, పి నవకుమార్, పాతకోట రవి, ఉప్పుటూరి గురుస్వామి, షేక్ అబ్దుల్ సమద్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి సీఐను కలసిన వరికుంట్ల అనిల్



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లు ను సోమవారం నాడు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు ను అనిల్ శాలువాతో సత్కరించి, తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సై రవీందర్ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 26**

బేస్తవారిపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవీంద్ర రెడ్డి నాయకులు సోమవారం కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు సైదులు (కాసిం పీరా) టిడిపి సీనియర్ నాయకుడు జేబీకే పురం ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, బేస్తవారిపేట టిడిపి సీనియర్ నాయకుడుసత్తేలీ కృష్ణ యాదవ్, పెద్దఓబీనేనిపల్లి టిడిపి నాయకులు వెన్నా కృష్ణారెడ్డి,ముప్పూరి రాము కస్టర్ ఇంచార్జి, ఎస్కె ఖాదర్ బాషా మండల ఉపాధ్యాయ అధ్యక్షుడు,టిడిపి యువ నాయకుడు దూదేకుల నాగూర్. మాజీ వార్డ్ నెంబర్ అమృత రాజు మరియు రమేష్ , బేస్తవారిపేట 7 వ వార్డ్ మెంబర్ దూదేకుల శివ తదితులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 26**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం నందు మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతాయని సాధన మండలి అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం గం 9 లకు తిరుమల-తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సహకారంతో "గోపూజ" కార్యక్రమం,గం 10 లకు జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మకు పురుష సూక్తులతో అభిషేకాలు, అనంతరం నారాయణోపనిషత్తు, శ్రీకృష్ణ చాలీసా, మధురాష్టకము, పారాయణ నిర్వహించబడతాయన్నారు.గం 11 లకు తిరుమల-తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సహకారంతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు.గం 12 లకు "ఉట్టి"మహోత్సవం, అనంతరం కోలాటం నిర్వహించడం జరుగుతుందని అరుణ కుమారి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఆమె కోరారు.

## పొదిలి సీఐను కలసిన బెల్లంకొండ శ్రీనివాసరావు

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన టీ వెంకటేశ్వర్లు సోమవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు సి ఐ వెంకటేశ్వర్లు ను కలసిన వారిలో బెల్లంకొండ శ్రీనివాసరావు తో పాటు స్థానిక వీరిశెట్టి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, అకాడమిక్ డైరెక్టర్ వి కృష్ణంరాజు, మండల దేశం నాయకులు కే రవికుమార్ రెడ్డి, జనసేన నాయకులు భార్గవ్ నాయుడు తదితరులు ఉన్నారు.



## శ్రీకృష్ణ దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీకృష్ణ దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రాధాకృష్ణుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన వేద పండితులు వితపు కుమారస్వామి వేదమంత్రాలతో ఘనంగా పూజలు జరిపారు. పూజానంతరం శ్రీకృష్ణ దేవస్థానం నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ చెనికల న్నికల పెదమాల కొండయ్య , చెనికల మాల కొండయ్య (పెద్దాయన) పెదవెంగయ్య, వెంగళరావు, నాగయ్య, మల్లికార్జున, బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ చెనికల నాగేశ్వరరావు, చినమాల కొండయ్య, నాయుడు, చంద్రయ్య, గాగయ్య, నాగేశ్వరరావు, మిరియం గురవయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, నోరు బోయిన గిడ్డయ్య యాదవ్ , దారపనేని రాజేంద్రప్రసాద్ , నాగినేని రమేష్ బాబు, గడుపూటి వెంకటేశ్వర్లు, చెనికల మల్లికార్జున (బెంగళూరు) మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, మానం వెంగయ్య, చెనికల నాగరాజు, నాగార్జున, వెంకటేశ్వరరావు (బచ్చు) బైరెడ్డిని, దారపనేని ని దుశ్శాలవలతో సన్మానించి పూలదండలతో సత్కరించి, శ్రీకృష్ణ చిత్రపటాన్ని అందజేశారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చెనికల మాలకొండయ్య, రమాదేవి దంపతులు ఏర్పాటు చేశారు. ఊరేగింపు బండి డెకరేషన్ నల్లగొర్ల పెద ఓబయ్య అండ్ బ్రదర్స్, భజన కార్యక్రమం బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్, నాగరాజు, డీజే బండి ని చెనికల ప్రసాద్ ఏర్పాటు చేశారు. చెనికల వారి కుటుంబల సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, బొడ్డు వారి కుటుంబ సభ్యులు ఏర్పాట్లను ఆద్యాంతం పరిశీలించారు.

## శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కళాశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు






**కావలి పెన్ పవర్ ఆగస్ట్ 26**

కావలి పట్టణంలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కళాశాలలో సోమవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను ప్రిన్సిపల్ బత్తిన అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యతో పాటు మానసికఉల్లాసాన్ని ఒత్తిడి లేని అనుకరణతో కూడిన విద్యను అందించేందుకు ప్రిన్సిపల్ అయ్యల రెడ్డి నిరంతరం వారు చేయుచున్న కృషి మరియు వారిమీద శ్రద్ధ చూపుతూ, మనసులో హత్తుకునే అంశాలు చిన్నవయసునుండే పిల్లల్లో చూడాలిఅ అదృష్టంఒక్క శ్రీ సాయికళాశాల ప్రాంగణంలోనే విద్యార్థిని విద్యార్థులకు ఉంటుంది. ఉపాధ్యాయులకు శిక్షణ మరియు మోటివేషన్నేస్తూ విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రాక్టికల్ గా కార్యక్రమాలు నిర్వహిస్తూ, చుక్కానిలా ముందుచూపుతో విద్యను అందించడంలో కరస్పాండెంట్ కు సాటిలేదు అనుటలో సందేహం లేదు. చక్కని శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులను చూచి వారి తల్లిదండ్రులు పొందిన ఆనందానికి అవధులు లేవు అనేదానికి ఈ కళాశాల లోనే నిర్వహించిన కార్యక్రమాలే నిదర్శనమని తెలిపారు.పిల్లల మనసును ప్రశాంతంగా సామాజిక వికాసానికి ,అలసట లేని విద్యకు ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నపిల్లలను, విద్యార్థులకు అధ్యాపకులే చక్కటి శ్రీకృష్ణరూపం అలంకరణ చేసి వారినిసంతోష పరిచారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన సిబ్బందికి కరస్పాండెంట్ అయ్యలరెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సిఎం చంద్రబాబు పేరిట గురవారెడ్డి ప్రత్యేక పూజలు

**పెన్ పవర్ - శ్రీకాళహస్తి,ఆగష్టు 26**

కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయము నందు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవా రెడ్డి, నాయకులు శ్రీకృష్ణుని దర్శించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు మునిరాజా యాదవ్ ధర్మ యాదవ్ పూజారులు రెడ్డివారి గురువారెడ్డిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవా రెడ్డితో పాటు ఏర్పేడు మండలం సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, పార్టీ నాయకులు సోమశేఖర్ యాదవ్, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బేస్తవారిపేటలో స్టేట్ హైవే సిబ్బంది నిర్లక్ష్యం..!!

**యువకుడికి తీవ్ర గాయాలు ఒంగోలుకు తరలింపు**



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 26**

బెస్తవారిపేట పట్టణంలో అనంతపూర్ టు అమరావతి నేషనల్ హైవే 544 ఈ రోడ్డులో సోమవారం తెల్లవారుజామున ఒక యువకుడు బైక్ పై నుండి కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. నేషనల్ హైవే సిబ్బందిగత రెండు రోజుల క్రిందట పాత వెంకటేశ్వర సినిమా హాల్ వద్ద నుండి ఫ్లైఓవర్ వరకు చిన్న చిన్న చిప్స్ రోడ్డుపై వేయడంతో ట్రైలర్స్ కాలనీకి చెందిన షేక్ సుభాని అనే వ్యక్తి బేస్తవారిపేట బస్టాండ్ వద్ద రోడ్డుపై చిప్స్ ఉండటంతో బైకు అదుపుతప్పి పక్కన ఉన్న ఇనుప గ్రిల్స్ కు బలంగా ఢీ కొన్నాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు వెంటనే స్పందించి 108 లో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆ యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు లోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.ఈ ప్రమాదానికి కారణము నేషనల్ హైవే వారు రోడ్డుపై చిప్స్ వేయటం వలననే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలియజేశారు.ఇప్పటికైనా స్టేట్ హైవే సిబ్బందిస్పందించి రోడ్డుపై ఉన్న చిప్స్ తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శివయ్య సేవలో తెలంగాణ దేవదాయశాఖ కమిషనరు



**పెన్ పవర్ - శ్రీకాళహస్తి,ఆగష్టు 26**

శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరస్వామిని సోమవారం తెలంగాణ రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ కమిషనరు హనుమంతరావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ కారుణ్యమూర్తి మదర్ థెరిస్సా



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ భారతరత్న మదర్ థెరిస్సా ప్రపంచ కారుణ్యమూర్తి అన్నారు, పేద ప్రజలకు ప్రేమ తత్వాన్ని అందించిన త్యాగశీలి అన్నారు, ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని చాటిచెప్పిన గొప్ప మహిళామణి అన్నారు. 18 సంవత్సరాల వయసులోనే ఇల్లు వదిలి సిస్టర్స్ ఆఫ్ చారిటీ అనే ప్రచారకుల సంఘంలో చేరి అనేక సేవలను అందించడం జరిగిందని తెలిపారు. అటువంటి కారుణ్యమూర్తి ప్రపంచంలోనే అరుదు అని రహీం తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నయీమ్ భాష, కరిముల్లా, బషీర్, రసూల్, డాక్టర్ రాయ్, మస్తాన్, పాల్గొన్నారు.

## కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్ర నియమకం



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్రను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి జాతీయ అధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నియామక పత్రాన్ని ఆయన దారం రాఘవేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణ , ప్రకాశం జిల్లాలోని కాపు కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కాపు కులస్తులను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవాసమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన దారం రాఘవేంద్రకు బండారు నరసింహారావు, శెట్టి కొండయ్య , గోకరాజు హరికృష్ణ, ఏకాంబరం విశ్వనాథ్, గోకరాజు కొండయ్య దారం మహేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం



**కందుకూరు పెన్ పవర్,ఆగస్టు 26**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కార్యాలయం లో బాజపా సభ్యత్వనమోదు కార్యక్రమం పై కార్యశాల (వర్కుషాప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెల తేదీతో సభ్యత్వ గడువు ముగిసినందున సెప్టెంబర్ నెల ఒకటవ తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నడ్డా నుండి తీసుకొనుట ద్వారా అగునని, పట్టణంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని సభ్యత్వ నమోదు వేగవంతంగా చేయాలని కోరారు. పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వర ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళి క్రిష్ణ నాయుడు కావలి కందుకూరు నియోజకవర్గఈ కార్యక్రమబాద్యులు బెల్లంకొండ మాల్యాద్రి నాయుడు, నియోజకవర్గసమన్వయ కర్త గట్టమనేని హరిబాబు, సహ కన్వీనర్ జొన్నాదుల సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, ప్రధాన కార్యదర్శి చుండి మురళీధర్, ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, బొర్రా కోటేశ్వరరావు, యస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం, యస్. సి. మోర్చా నాయకులు జి. మొజెస్, మైనార్టీ మోర్చా నాయకులు సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్, సీనియర్ నాయకులు ముప్పల భూషయ్య, తానికొండ కోటయ్య, న్యాయవాది మద్దాలి అయ్యప్ప, కోశాధికారి చిన్ని పాండు రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ భీమా నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

పట్టణములోని పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ కార్యాలయం వద్ద సోమవారం సీఐ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు . ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ ను టిడిపి ముస్లిం నాయకులు హాజీ గౌస్ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రఫీ కోడిగుంపల నాయిబ్ రసూల్, ఎస్.కె చిన్న హజరత్, మాచర్ల రెహ్మాన్, అస్లీమ్, పట్టు మస్తాన్, సందాని, మొబీనా మౌలాలి, టిడిపి ముస్లిం సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ విశిష్ట సేవ పురస్కారం అందుకున్న బుచ్చేశ్వరావు..







**ఒంగోలు,పెన్ పవర్,ఆగస్టు,26**

సామాజిక సేవా రంగంలో బుచ్చె స్వరావు సేవలు ప్రశంసనీయమని ఏషియన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మన్నే మానస అన్నారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన జాతీయ పురస్కార వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అప్పుడే మంచి సమాజం తయారవుతుంది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఇటీవల కాలంలో వైరల్ ఫీవర్లు ఎక్కువగా ఉన్నాయని అన్నరు. ప్రతి ఒక్కరూ మంచి నడవడిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే ఎటువంటి రోగాలు రావని అన్నారు. ఇటువంటి భరతనాట్య కళాకారులకు మరియు సామాజిక సేవా రంగంలో పనిచేస్తున్న వారిని ఒకే వేదికపై తీసుకురావడంలో బుచ్చేశ్వరావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉన్నప్పుడే మంచి సమాజం తయారవుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాధ్యతగా పెంచాలని అప్పుడే వారికి చక్కటి సంస్కారం వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేసే వ్యక్తులను వారి యొక్క విధానాలను స్ఫూర్తిగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు. బుచ్చిస్వరరావు సమాజ సేవలో చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా జాతీయ పురస్కారాల వేడుకలు ఎంతో అద్భుతంగా నిర్వహిస్తారని అన్నారు. మాకు వాటితో ఆత్మీయ అనుబంధం వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి నన్ను గౌరవంగా పిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు జడ సురేష్ బాబు మాట్లాడుతూ చిన్నారుల ప్రోత్సహించటం అనేది చాలా గొప్ప విషయమని అటువంటి వారిని గుర్తించి వారికి అవార్డులు ఇస్తున్న ఘనత బుచ్చిస్వర రావు కి దక్కిందని అన్నారు. నలుగురు ముఖ్యమంత్రి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చేస్తున్న కార్యక్రమాలు ఎందరుకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మంచితనం విలువలతో పాటు ఎదుటివారిని గౌరవించే గుణం కలిగిన బుచ్చిస్వర రావు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తాసిల్దార్ పీ మధుసూదన్ రావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను. గౌరవిస్తూ చిన్నారులు ప్రోత్సహించడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. సమాజ సేవ చేస్తున్న వారిని ప్రోత్సహించటం చాలా అభినందనీయమని కొనియాడారు. బుచ్చి స్వర రావు. చాలా కాలం నుండి వివిధ సేవా కార్యక్రమాలు నిరుద్యోగంగా కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని వారితో తనకు ఆత్మీయ అనుబంధం ఉన్నదని అన్నారు. సమాజ సేవ అనేది ఒక బాధ్యతతో కూడుకున్న పని అని అటువంటి వారిని గుర్తించి ఒకే వేదికపై తీసుకువచ్చి వారిని ప్రోత్సహిస్తున్న విధానం అభినందనీయము అన్నారు. అనంతరం బుచ్చేశ్వరావును పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మన్నే మానస, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చేపల వంశీకృష్ణ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారకనాథ్, లెక్చరర్ లక్ష్మి గాయత్రి, నాట్య గురువు డాక్టర్ కళ్లెం శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టు నాసిర్,గణపాటి శ్రీమధు,మురళీకృష్ణ,దోస్తీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ మహబూబ్,ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి, సామాజికవేత్త అల్లూరి రవికిరణ్, మరియు బెజగం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, ఆగస్టు 26**

పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీశిరిడి సాయిబాబా దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో భక్తులు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం గణపతి పూజ, పురుష సూక్త సహిత అభిషేకం, సహస్రనామార్చన, భక్తులు తెచ్చిన 108 నైవేద్యములను స్వామివారికి ఆరగింపు తదితర సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమంలో డా. ఎస్ సుబ్బారెడ్డి, గుత్తి శ్రీధర్ దంపతులు పాల్గొని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము, చిన్నపిల్లల గోపిక, శ్రీకృష్ణుల వేషధారణ, పిల్లలకు వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు.

మహిళా భక్తులు స్వామివారి సమక్షంలో కోలాట భజనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, మండల వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండ రాయుడు, రామనబోయిన శ్రీనివాసులు, కనమరల కృష్ణారెడ్డి, అరుణోదర్, శ్రీ సాయి మహిళా సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.



## పొదిలి ఎస్ఐను కలసిన మానవ హక్కుల సంఘం సభ్యులు




**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను సోమవారం నాడు మానవ హక్కులు, మరియు అవినీతి నిరోధక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువాతో సత్కరించి, తమ శు భాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో మానవ హక్కుల సంఘం నాయకులు గౌరీ పేరు కిషోర్ కుమార్, మహిళా విభాగపు నాయకురాలు వై కిరణ్మయి, సభ్యులు ఎన్ బాలస్వామి, ఎస్ మధు కుమార్, ఎం నవీన్ కుమార్, కే రాజేష్ తదితరులు ఉన్నారు

## పేకాట శిబిరం పై దాడి.... 14 మంది అరెస్ట్

**వేటపాలెం,పెన్ పవర్ ,ఆగస్టు 26**

వేటపాలెం మండలంలోని కటారిపాలెం శివార్లలో పేకాట ఆడుతున్న 14 మందిని ఎస్ఐ వెంకటేశ్వర్లు సోమవారం పట్టుకున్నారు. వారి నుండి 11100 రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండల పరిధిలో ఎవరూ పేకాట,కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు. పోలీసు బృందాలు నిఘా పెట్టి నిరంతరం దాడులు చేస్తాయని కూడా ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.




## డ్రైవర్లు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి: ఎస్సై వెలగా మహేష్

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 24**


పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లకు స్థానిక ఎస్సై వెలగా మహేష్ సోమవారం నాడు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవరు బాధ్యతాయుతంగా పనిచేయాలని అదేవిధంగా యూనిఫామ్ ను తప్పనిసరిగా ధరించాలని తమ యొక్క వాహనాలకు ఇన్సూరెన్స్ మరియు సంబంధిత పేపర్లన్నీ సరిగా ఉండాలని ఆ విధంగా లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు తమ యొక్క వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకున్న ఎడల చర్యలు తీసుకోబడునని తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్ విధిగా తమ యొక్క కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని బాధ్యతలు నిర్వహించాలని కనుక అభద్రత చర్యలుజరిగినఎడల వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వారిని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ నందు స్థానిక ఆటో డ్రైవర్లు కార్ డ్రైవర్లు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# గ్రావెల్‌తో కాల్వ పూడ్చివేత నీటిపారుదలకు అడ్డంకిగా మారిన ఆక్రమణ







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

గ్రావెల్ తో నీటిపారుదల కాలువ పూడ్చి వేయడంతో నీటిపారుదలకు అడ్డంకిగా మారిందని రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన యర్రం పాపయ్య, యర్రం సుబ్బారావు లకు పిత్రార్జితంగా వచ్చిన తమభూమి కాకుటూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నట్లు తెలిపారు. బస్టాండ్ కు ఎదురు రోడ్డుకు ఉత్తరం వైపు ఇద్దరికీ కలిపి 6.65 సెంట్లు భూమి ఉన్నట్లు తెలిపారు. సర్వేనెంబర్ 69/2,70/6,70/4,69/1,74/16లలో మొత్తం 6.65 సెంట్లు ఉన్నట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా నిర్మిస్తున్న 167/బి నేషనల్ హైవే మా పొలం కు తూర్పు వైపు ఉన్న వ్యక్తులు వారి పొలంలో ప్రహరీ గోడ నిర్మించి రోడ్డు పక్కన నీరు వెళ్లే వరవ లేకుండా పూడ్చి వేశారని అన్నారు. రోడ్డు పక్కన ఇన్ని సంవత్సరాలుగా ఉన్న పురాతన వరవను ఆక్రమించి పూడ్చి వేశారని అన్నారు. అందుచేత మా పొలంలో నీరు తూర్పు వైపుకు వెళ్లడం లేదని అన్నారు. దయచేసి అక్రమంగా పూడ్చివేసిన వరవను మరల పునరుద్ధరించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# విశ్వమాత.... మదర్ థెరిసా

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

పేదల పాలిటి పెన్నిధి, అభాగ్యుల పాలిట ఆశాజ్యోతి. దీనజనులకు దయామయి. కష్టాల్లో ఉన్న వారికి కరుణామూర్తి. సర్వజనులకు సేవా మూర్తి... "మదర్ తెరిస్సా".. అత్యంత ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న, శాంతి దూత మదర్ తెరిస్సా కష్టాల్లో ఉన్న వారిని వెతికి సహాయం చేసిన "విశ్వమాత". "మదర్ తెరిసా" చేసిన సేవలు హద్దులు, సరిహద్దులు, ఖండాలు దాటి 71 దేశాల్లో ఆమె ఆశ్రమాలు, ఆసుపత్రులు, బడులు ఉన్నాయి. ప్రపంచంలో ఎవరికీ దక్కని పేరు ఆమెకు దక్కింది. " ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న. పేదలు నాకు దేముడిచ్చిన వరాలు" అంటూ జాతిని మేల్కొల్పిన మన మదర్ థెరీసా... మాసిడోనియాలోని ఓ ఆల్బేనియన్ సంతతికి చెందిన కుటుంబంలో గోన్హా బోజాక్షువు అనే పేరుతో ఆగస్టు 26వ తేదీ 1910వ సంవత్సరంలో జన్మించారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ప్ స్వరూప రెడ్డి పేర్కొన్నారు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వరూప రెడ్డి ."మదర్ థెరిసా" జీవిత విశేషాలను వివరించారు. ఆగ్నస్‌కు 8 సంవత్సరాల వయసున్నప్పుడు ఆమె తండ్రి నికోలా గోక్షా బోజాక్షువు వ్యాధికి గురై మరణించారని.



ఆయన మరణం తరువాత రోమన్ కాథలిక్‌గా పెరిగిన ఆమె, అప్పట్లోనే మిషనరీలపై ఇష్టం పెంచుకున్నారన్నారు. 12 సంవత్సరాల వయసులోనే మిషనరీలలో చేరాలని ఆమె నిర్ణయించుకున్నారని. అయితే అప్పుడు కుదరక పద్దెనిమిదేళ్ల ప్రాయంలో ఇల్లు వదలి సిస్టర్స్ ఆఫ్ లోరెటొలో మిషనరీగా చేరారన్నారు. ఆటుపై ఏనాడు కూడా ఆగ్నస్ తన కుటుంబ సభ్యులను చూడలేదు. ముందుగా ఆగ్నస్ ఐర్లాండ్ దేశంలోని రాత్‌ఫార్న్‌హామ్‌లో ఉన్న లోరెటో అబ్బేలో ఇంగ్లీషు భాష నేర్చుకునేందుకు వెళ్లారు. ఆ తరువాత 1929లో భారతదేశానికి వచ్చిన ఆమె హిమాలయాల దగ్గర్లోని డార్జిలింగ్‌లో తన మిషనరీ జీవితాన్ని ప్రారంభించారని. 1931 మే 24న సన్యాస జీవితాన్ని ప్రారంభించిన ఆగ్నస్... తన పేరును థెరీసాగా మార్చుకున్నారన్నారు. ఆపై 1937, మే 14న పూర్తిగా సన్యాస జీవితానికి అంకితమయ్యారని. ఈ సమయంలో తూర్పు కలకత్తాలోని "లోరెటొ కాన్వెంట్ స్కూల్"లో ఉపాధ్యాయినిగా పనిచేసిన థెరిస్సా.. ఆ వృత్తిలో సంతోషాన్ని పొందినప్పటికీ, చుట్టుప్రక్కల ప్రబలి ఉన్న పేదరికాన్ని చూసి చలించిపోయేవారని. అక్కడి మురికి వాడల్లో పేద ప్రజల బ్రతుకు జీవనం చూసి చలించిపోయి 1946లో స్కూలును వదలి పేదలకు సేవ చేసేందుకు ప్రభుత్వం నుంచి అంగీకారం పొందారన్నారు. ఎలాంటి నిధులు లేకుండా తొలిసారిగా భారత్‌లో అనాథ పిల్లలకు ఓపెన్ ఎయిర్ స్కూల్‌ను ప్రారంభించారని. అనతి కాలంలోనే ఆమె సేవానిరతిని గుర్తించిన వాలంటీర్లు మదర్‌కు సాయంగా ఆ స్కూల్‌లో చేరారు. అప్పుడే ఆర్థికపరమైన సాయం కూడా ఆమెకు అందడం మొదలయ్యిందన్నారు. దీంతో మదర్ మరికాస్త ముందుకెళ్లి అక్టోబర్ 7, 1950లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ అనే సంస్థను స్థాపించారని అనాథలకు ప్రేమ కరుణ.. వాత్సల్యాన్ని పంచడమే లక్ష్యంగా ప్రారంభమైన మిషనరీష్ ఆఫ్ ఛారిటీ ఇంతింతై వటుడింతై అన్నట్లు దేశదేశాలకు పాకిందన్నారు. వృద్ధులకోసం... కుష్టువ్యాధిగ్రస్తుల కోసం, పేద రోగులకు వైద్య సాయం వంటి ఎన్నో ఎన్నెన్నో పథకాలను ఆమె ఆవిష్కరించారన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ ప్రస్తుతం ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, ఇటలీ, గ్రేట్ బ్రిటన్, ఐర్లాండ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా తదితర దేశాల్లో అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. మదర్ కు 1971లో 23వ పోప్ జాన్ శాంతి అవార్డు.. అనంతరం అంతర్జాతీయ శాంతి స్థాపనకై కృషి చేసినందుకు 1972లో నెహ్రూ పురస్కారం, 1979లో బాల్జాన్ అవార్డులు మదర్‌కు వచ్చాయని. ఇప్పటికి ప్రపంచవ్యాప్తంగా 87 దేశాల్లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ తరపున అనేక వేల మంది సేవలందిస్తున్నారంటే మదర్ మాటలు, ఆమె చూపిన బాట ఎంతమందిని ప్రభావితం చేశాయో అవగతమవుతుందన్నారు. 1983 లో తొలిసారిగా గుండెపోటుకు గురైన మదర్ 1989లో శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చిందని. ఆ తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉండడంతో చివరికి 1997లో సెప్టెంబర్ 5న తనువు చాలించారన్నారు. "దేవుడు ఇప్పటికీ ప్రపంచాన్ని ప్రేమిస్తున్నాడు. ఆయన మిమ్మల్ని, నన్ను కూడా అలాగే పంపించాడు. ఆయనకు పేదలంటే జాలి, ప్రేమ ఎక్కువగా ఉన్నాయ"ని తరచుగా చెప్పే మదర్.. ఈ రకంగా దేవుడి వద్దకే శాశ్వతంగా వెళ్లిపోయారన్నారు. కడుపుతెంచుకు పుట్టకపోయినా విశ్వమానవాళిని సొంత బిడ్డల్లాగా చూసిన ఆ మాతృమూర్తికి పేద ప్రజలమీద ఎంతో అభిమానం అందుకే... మదర్ థెరిస్సా గురించి చదువుతున్నప్పుడు, తెలుసుకుంటున్నప్పుడు.. అందరి హృదయాలు ద్రవిస్తాయని. జీవితం అంతా దీనుల సేవకే అంకితం చేసిన ఆ మహనీయురాలంతటి వ్యక్తిని ఇకముందు చూడలేమేమో అనిపిస్తుంటుందన్నారు. "ప్రతి మనిషికి ప్రేమను పంచాలి సేవకన్నా జీవితానికి మరో అర్థం లేదు" అనే సంకల్పం అనే ఆశయం చాలా గొప్పదన్నారు.

## సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేసిన సిఐ భీమ్ నాయక్





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు సోమవారం సీఐగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన రామనాయక్ పలు గ్రామాల సర్పంచుల తోటి సమావేశం నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల సర్పంచ్లు మర్యాదపూర్వకంగా సీఐ భీమ్ నాయక్ ను కలిశారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచుల సమావేశంలో సిఐ భీమ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలోని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకునే చర్యలకు సర్పంచులు పూర్తి సహకారం అందించాలని అదేవిధంగా కొత్త వ్యక్తులు సంచలనపై అనుమానం వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సీఐ భీమ్ నాయక్ కోరారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని సర్పంచులు , ఏఎస్ఐ ముల్లా , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐ భీమ్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు




**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

పట్టణములోని పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ కార్యాలయం వద్ద సోమవారం సీఐ భీమ్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు . ఈ సందర్భంగా సీఐ భీమ్ నాయక్ ను టిడిపి ముస్లిం నాయకులు హాజీ గౌస్ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రఫీ కోడిగుంపల నాయిబ్ రసూల్, ఎస్.కె చిన్న హజరత్, మాచర్ల రెహ్మాన్, అస్లీమ్, పట్టు మస్తాన్, సందాని, మొబీనా మౌలాలి, టిడిపి ముస్లిం సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి గల్లా రీ ఎంట్రీ

**పెన్ పవర్ – తిరుపతి బ్యూరో, ఆగస్టు 26**

తొందరపాటు నిర్ణయాలకు ఒక్కోసారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సివస్తుంది. గుంటూరు మాజీ ఎంపీ, అమర్ రాజా సంస్థల యజమాని గల్లా జయదేవ్ అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. ఆవేశంలో గత ఎన్నికల్లో రాజకీయాల నుంచి వైదొలిగిన ఆయన ఇప్పుడు టీడీపీ దశ తిరగడంతో తన భవిష్యత్తుకు తానే అడ్డుగోడ అయినట్లు బాధపడుతున్నారు. చేసేది లేక మళ్లీ తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. రాజకీయాలకు తాత్కాలిక విరామం ప్రకటించకుండా ఉండే ఇప్పుడు ఎన్డీయే కూటమిలో ఆయన కీ రోల్‌లో ఉండేవారు. చంద్రబాబు చెప్పినట్లు గుంటూరు ఎంపీగా మూడోసారి పోటీ చేస్తే కేంద్ర మంత్రి అయ్యేవారు. రామ్మోహన్‌నాయుడికి కేంద్ర మంత్రివర్గంలో కీలక స్థానం రావడానికి జయదేవ్ పోటీలో లేకపోవడమే కారణం. జగన్ రాజకీయ ప్రత్యర్థులను వేటాడే క్రమంలో జయదేవ్‌ను టార్గెట్ చేశారు. అది తట్టుకోలేక ఎప్పుడూ ఇలాగే ఉంటుందనే భయంతో జయదేవ్ గత ఎన్నికలకు ముందు రాజకీయాలకు దూరమయ్యారు. ఎన్డీయేకి గెలుపు అవకాశాలున్నాయని తెలిసినా ఒకవేళ మళ్లీ జగన్ వస్తే ఇబ్బంది పడతామనే ఉద్దేశంతో పక్కకు తప్పుకున్నారు. జయదేవ్ కాదనడం వల్లే గుంటూరు ఎంపీ సీటును పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఇచ్చారు. ఆయన ఇప్పుడు కేంద్ర మంత్రి అయ్యారు. ఇదంతా చూసి తాను ఎంత తప్పు చేశానో అని జయదేవ్ తెగ బాధపడుతున్నారు. అయిందేదో అయింది మళ్లీ తనకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబును కోరుతున్నారు. త్వరలో ఆయన మళ్లీ టీడీపీలోకి పునఃప్రవేశించనున్నారు.

**ఇదీ చంద్రబాబు ఆఫర్ ...:** ఏపీలో ఎన్డీయే గెలుపు తర్వాత రాజకీయాల్లో లేకపోయినా తత్వం బోధపడి చంద్రబాబుకు దగ్గరగానే మసిలారు జయదేవ్. చంద్రబాబు ఢిల్లీలో వెళ్లినప్పుడల్లా జయదేవ్ నివాసంలోనే ఉండేవారు. జయదేవ్ పరిస్థితిని గమనించిన చంద్రబాబు మళ్లీ పార్టీలోకి రమ్మని సూచించారు. ప్రస్తుతానికి ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా నియమిస్తానని చెప్పినట్లు సమాచారం అందుతోంది. అయితే



రాజకీయ కుటుంబానికి చెందిన గల్లా జయదేవ్‌కు తన సొంత ప్రాంతం చిత్తూరు జిల్లాలో మంచి పట్టు ఉంది. రెండు సార్లు ఎంపీగా పని చేసిన గుంటూరులోనూ మంచి పలుకుబడి, పరపతి ఉన్నాయి. పార్టీలోనూ అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ వద్ద గుర్తింపు ఉండటం వల్ల మళ్లీ కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నారు. అయితే ఢిల్లీ పదవికి పరిమితమైతే గ్రౌండ్ లెవెల్‌లో ప్రజలకు దూరమయ్యే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. ఢిల్లీ పోస్టు తీసుకోవాలా? వద్దా? అని తర్జనభర్జన పడుతున్నారు.

**రాజ్యసభపై ఆశలు ..:** రాజ్యసభకు వెళితే మళ్లీ కీ రోల్‌లోకి రావచ్చని ఆయన భావిస్తున్నారు. అందుకే ఎన్డీయే కూటమి తరపున రాజ్యసభ సభ్యుడిగా తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబును కోరారు. రాజ్యసభ సభ్యుడిగా వెళ్ళాలంటే అందుకు చాలా సమయం ఉంది కాబట్టి ఢిల్లీలో అధికార ప్రతినిధిగా ఉండాలనే చంద్రబాబు ఒత్తిడి చేస్తున్నారు. దీంతో జయదేవ్ ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో జయదేవ్ చంద్రబాబు నిర్ణయించినట్లు ఢిల్లీలో అధికార ప్రతినిధి అవుతారా? లేక జయదేవ్ ఆశిస్తున్నట్లు రాజ్యసభలో అడుగుపెడతారా? అన్నది చూడాల్సివుంది.

## శ్రీకాళహస్తిని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

### తెలుగుదేశం నాయకులు

**పెన్ పవర్ – శ్రీకాళహస్తి.ఆగష్టు 26**



ప్రభుత్వం ఏర్పడిన 65 రోజుల్లోనే శ్రీ కాళహస్తిలో బొజ్జల సుధీర్ రెడ్డి తనదైన శైలిలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలుగుదేశం నాయకులు కొనియాడారు. శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయం నందు సోమవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి 65 రోజుల పాలనపై టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, సుబ్బా రెడ్డి, కాంటా రమేష్, మిన్నల్ రవి మాట్లాడారు. శ్రీకాళహస్తి లో జరుగుతున్న అభివృద్ధి, ప్రజల స్వేచ్ఛ కోసం ఫ్రెండ్లీ పోలిసింగ్ వ్యవస్థను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గెలిచిన వారం రోజులలోనే శ్రీకాళహస్తి దేవస్థానన్ని ప్రక్షాళన చేసి గుడి ఆదాయం పెంచారన్నారన్నారు. గత ప్రభుత్వంలో దేవస్థానం నందు వస్తున్న ఆదాయం కంటే 1.2 కోట్లు ఎక్కువ వచ్చేలా చేయండి జరిగిందని చెప్పారు. రాజీవ్ నగర్ నందు అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జా కు గురైన స్థలాలను నిజమైన లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బీసీ, గర్ల్స్, ప్రభుత్వ హాస్టల్స్ ను పరిశీలించి రెండు నెలల్లోనే వాటిని అభివృద్ధి చేయడం తో విద్యార్థులు వారి తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపలిటి నందు డ్రైనేజీ సిల్ట్ తొలగించకపోవడంతో వర్షపు నీరు రోడ్లు, ఇంట్లో కి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు, దానికోసం ఎమ్మెల్యే 50 లక్షల రూపాయలతో సిల్ట్ క్లీనింగ్ చేయించారని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు ఉచిత ఇసుక దొరుకుతుందని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభించిందన్నారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేసి ప్రజలు వ్యాపారులు స్వచ్ఛంగా వారి వారి వ్యాపారాలు చేసుకునే విధంగా శాంతి భద్రతలను ఏర్పాటు చేశారని చెప్పారు. బొజ్జల పాలన వచ్చింది – శ్రీకాళహస్తి ఊపిరి పీల్చుకుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, సుబ్బారెడ్డి, కంటా రమేష్, మిన్నల్ రవి, గాదిపాకుల గోపి, సుబ్రహ్మణ్యం నాయుడు, గుత్త విజయ్, అర్ముగాం, కిట్టు, ఖాదర్ తదితరులు;పాల్గొన్నారు.

## పొదిలి సీఐ, ఎస్ ఐ లను కలసిన వరికుంట్ల అనిల్






**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమనలను సోమవారం నాడు తెలుగుదేశం యువ నాయకులు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయా పోలీసు అధికారులను శాలువలతో సత్కరించి, పూల బొకేలు అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలిలో సోమవారం నాడు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణ శివారులోని దర్శి రోడ్డులో ఉన్న గో సంరక్షణ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఎంతో ఘనంగా, అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు గోపూజ, గాయత్రి హోమం జరిపించారు అలాగే గో సంరక్షణ కేంద్రంలోని గోవులకు పండ్లు, పచ్చి గ్రాసం అందిం చి, తమ మానవతను చాటుకున్నారు ఈ వేడుకల్లో పాల్గొన్న బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రాచీన భారతీయ సంస్కృతి, సంపదలకు ప్రతీక గోమాతగా అభివర్ణించారు గోమాతను పూజించడం తోపాటు ఆదరించడం మన భారతీయ సంస్కృతికి ముఖ్య లక్షణం అన్నారు అలాగే గోమాత విశిష్టతను విజయలక్ష్మి అందరికీ అర్థమయ్యేలా వివరించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, గో సంరక్షణ కేంద్రం గౌరవాధ్యక్షులు అప్పల వెంకట సత్యనారాయణ, అప్పల శంకరరావు, గో సంరక్షణ కేంద్రం కమిటీ కార్యదర్శి జగదీశ్వర రావు, కోశాధికారి నాగరాజు, ఆకుపాటి లక్ష్మణ, వై వెంకట మోహన్ రావు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాజువయ్యా...మహారాజు వయ్యా

## పేరులోనే కాదు పాలనలోనే డేవిడ్ రాజు... రాజే
## యర్రగోండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధి పతాకం ఎగురవేసిన తీరు మరవలేనిది
## యర్రగొండపాలం నియోజకవర్గ ప్రజల మనసు దోచుకున్న పాలపర్తి
## వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గ గిరిజన గూడేలాలలో తరగని ఆదరణ

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగష్టు 26**

మట్టికుండలో పుట్టిన మాణిక్యం పాలపర్తి ఆయన పేరు డేవిడ్ రాజు అయిన నిజంగా ప్రజా సేవచేయడంలో ,పాలన అందించడంలో ఆయన రాజే,యర్రగొండపాలెం నియోజకవర్గంగా అవతరించిన తర్వాత ఆదిమూలపుసురేష్ ,పాలపర్తి డేవిడ్ రాజులు శాసనసభ్యులుగా ఎన్నికైన ,యర్రగోండపాలెం అభివృద్ధికోసం తపించిన శాసనసభ్యుడు పాలపర్తి ఒక్కడే అని ప్రజలు ఆయనను కీర్తించడం విశేషం.పాలపర్తి డేవిడ్ రాజు రాజకీయ జీవితం ఆయన స్వంత గ్రామంలో మొదలైనప్పటికి ,యర్రగోండపాలెం నియోజకవర్గంలో ఆయనకు అభిమాన బంధువర్గం అధికమే.చిన్న పెద్ద తేడా లేకుండా రెండుచేతులెత్తి నమస్కరించడం,ప్రతి ఒక్కరిని పేరుపెట్టి పలకరించడంతో ,డేవిడ్ రాజును అభమానించే వారు కూడా ఎక్కువే.

**శాశ్విత అభివృద్ధి డేవిడ్ రాజు కృషే**

జిల్లాలోనే విసిరివేసినట్లు ఉన్న యర్రగోండపాలెం నియోజకవర్గంలో ,ఎన్నో శాశ్విత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత మాజి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజుకే దక్కుతుంది. యర్రగొండపాలెం శాసనసభ్యుడిగా బాధ్యతలు నిర్వహించిన ఐదేళ్ళకాలంలో నియోజకవర్గంలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచిపోయేలా జరగడంతో



పాలపర్తి డేవిడ్ రాజు ప్రజల మనసుదోచుకున్నాడు.తీవ్ర అనారోగ్యంతో వైద్యసేవలు పొందుతు ఆదివారం ఆయన తుది శ్వాస విడవడంతో నియోజకవర్గంలోని ఆయన అభిమానులు,తెదేపా,వైకాపా నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు.పాలపర్తి డేవిడ్ రాజు హయాంలో యర్రగొండపాలెంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తుకుతెచ్చుకుంటు ఆయన రాజకీయ జీవితం గురించి ,ఆయనకు యర్రగొండపాలెంకు ఉన్న బంధం గురించి నెమరువేసుకుంటున్నారు. జిల్లాపరిషత్ చైర్మేన్ గా పదవి చేపట్టినప్పుడుకూడా యర్రగొండపాలెం మండలంలోని పలు గిరిజన గూడాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని,శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా నియోజకవర్గంలో సిమెంటురోడ్లు,చర్చిల నిర్మాణం మరమత్తులు,దేవాలయాల అభివృద్ధికి పాటు పడినతీరు



అభినందనీయమని హర్షిస్తున్నారు.

**అతిథి కాదు...అభివృద్ధి ప్రధాత...:** అవకాశవాద రాజకీయం చేయక యర్రగొండపాలెం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చిన మాజి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు అతిథి కాదని అభివృద్ధి ప్రధాత అంటు ఈ ప్రాంత ప్రజలు ఆయననుకీర్తిస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలో వంద పడకల వైద్యశాల మంజూరు, ప్రభుత్వ కళాశాలలో క్రీడా ప్రాంగణం,అంబేద్కర్ ఆడిటోరియం,మోడల్ డిగ్రికళాశాల, యస్టి గురుకుల జూనియర్ కళాశాల ఏర్పాటు,వెలుగు స్రీశక్తిభవనం,ఆర్టిసి బస్టాండుకు కృషి,అంతర్గత సిమెంటురోడ్లు,ఎన్టిఆర్ నగర్ , నీటిసమస్య తీర్చేందుకు సాగర్ జలాలు,మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి,తీగలేరు కాలువ పొడగింపుకోసం అనుమతులు, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో ఆయన గుర్తుగా మిగిలిపోయాయి.మొదట తెదేపా అభ్యర్థిగా పోటిచేసి ఓడిన,ఆతర్వాత వైసిపి అభ్యర్ధిగా గెలిచి టిడిపిలో చేరడం 2024 ఎన్నికల సమయంలో ఆయన కుమారుడు విజేష్ రాజును సంతనూతల పాడు కాంగ్రేసు పార్టి అభ్యర్ధిగా బరిలో దింపారు.ఇలా ఆయన రాజకీయ జీవితంలో అన్ని పార్టీలనుండి అభిమానులను సంపాదించుకోవడం ఆయనకే స్వంతం.మాజి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు అకాలమరణంతో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రజలు ,వివిధ పార్టిల నాయకులు నివాళులు అర్పించారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దాం





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 26**

ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దామని కర్లపాలెం ఎస్సై రవీంద్ర అన్నారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం శాఖ వారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో శాంతియుతమైన సమాజం కొరకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఈ పోలీసు రావు. ఎం పరమ. డి ధనంజయ్. బి రాజేష్. వి వెంకట్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి నాని ని మర్యాద పూర్వకంగా కలిసిన తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులుగాలి మురళి నాయుడు



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి, ఆగష్టు 26**

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని తిరుపతిలోని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి తీర్థప్రసాదాలు అందించి, దుశ్శాలువులతో సన్మానించిన గాలి మురళి నాయుడు. అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మీరు మీ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తి ఆలయానికి రావాలని తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆహ్వానించారు. అందుకు ఎమ్మెల్యే నాని స్పందిస్తూ గతంలో కూడా స్వామివారు దర్శనం కి రావడం జరిగింది. గెలిచిన తరువాత వివిధ దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకొన్నాను. త్వరలోనే వచ్చి శ్రీకాళహస్తీశ్వర స్వామివారు జ్ఞాన ప్రసూనాంబ సమేత ఆశీస్సులు తీసుకుంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వేడాం క్రిష్ణయ్య, రంగంపేట మోహన్ బాబు కాలేజ్ కరస్పాండెంట్ తులసి నాయుడు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు విజయ భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# హిందూ సమాజంలో కులాల పాత్ర అమోఘం

## సామాజిక సమరసత వేధిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్

**పెద్దదోన్నల పెన్ పవర్ ఆగస్టు 26**

హిందూ సమాజంలో కులాల పాత్ర అమోఘం అని సామాజిక సమరసత వేధిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ వ్యాఖ్యానించారు. సోమవారం స్థానిక శివసదనం లో వివిధ కులాల పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆరెస్సెస్ ఖండ కార్యవాహ్ కిషోర్ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి కులం గొప్పదే అని,ఏ కులము ఎక్కువ కాదు,ఏ కులము తక్కువ కాదు అని స్పష్టం చేశారు. మన కులం మనకు గొప్ప అని మన ఇంట్లో అనుకోవాలి, సమాజంలో అన్ని కులాలు సమానం అని భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెస్సెస్ సంపర్క ప్రముఖ్ కాళంరాజు రామకృష్ణ, ఐదు గ్రామాల నుంచి వివిధ కులాల వారు 18 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు తంగిరాల అశోక్ రెడ్డి. తంగిరాల కిషోర్ రెడ్డి. ఎం నాయుడు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి

## భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం -మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ
## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 26**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 30వ తేదీ చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని , రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారని వెల్లడించారు. పవన్ పిలుపుకు స్పందించి అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో బాగస్వాములు కావాలని కోరారు.

**భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం..**

భవిష్యత్ తరాల కోసం చెట్లనాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లని బాలాజి తెలిపారు. మన ముందు తరాల బాగు కోసమే ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించి ప్రభుత్వ లక్ష్యం మేరకు అడవుల విస్తీర్ణం పెరిగేలా కృషి చేయాలన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తోటే పని అయిపోయిందని అనుకోవద్దని, నాటిన మొక్కలను బాధ్యతాయుతంగా పర్యవేక్షించి సంరక్షించి చెట్లుగా ఎదిగేలా చేయాలన్నారు. మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునిస్తుం దని వెల్లడించారు. వాతావరణ కాలుష్యం నివారించడంతోపాటు మానవజీవనం సజావుగా సాగడానికి వృక్షసంపద ఎంతగానో ఉపకరిస్తుందన్నారు.రోజురోజుకూ వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెట్ల నరికివేతను నిలువరించి, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు పెంచాలన్నారు. జనసైనికులు, అన్ని వర్గాల ప్రజలు ఈ నెల 30వతేదీన నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటాలని కోరారు.

# పెద్దవయస్సులో సమాజహితం

## -దుగ్గి పోరాటం ప్రశంసనీయం, స్ఫూర్తి దాయకం -పట్ట -భద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు




**వేటపాలెం, ఆగస్టు 26,పెన్ పవర్**

వేటపాలెం అభివృద్ధి యే ధ్యేయంగా, ప్రజా సేవ యే పరమావధిగా భావించే సీనియ ర్ సిటిజన్,విశ్రాంత రైల్వే ఉద్యో గి, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఉక్కు మనిషి గ్రామాభ్యుదయ కమిటీ కన్వీనర్ దుగ్గి రామచం ద్ర రావు సామాజిక సేవా దృక్ప ధం ప్రశంసనీయం, స్ఫూర్తి దా యకమని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బా రావు అన్నారు.జీవీకేసీఎయిమ్ ఫర్ సేవ బాలుర వసతి గృహం లో, విద్యార్థుల మధ్య, పట్టభ ద్రుల సంఘం ఆధ్వర్యంలో, దుగ్గి రామచంద్ర రావు 82వ జన్మ దిన వేడుకలను,ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మా ట్లాడుతూ, వేటపాలెం రైల్వే ఉ ద్యోగిగా ఉంటూ, రైల్వే ప్రాంగ ణంలో ఏర్పాటుచేసిన పార్క్, వేటపాలెం గ్రామ కూడళ్ల లో ఏర్పాటు చేసి రహదారి బోర్డ్స్, ప్రజలకు ఎంతో ఉపయోగం పడ్డాయన్నారు. వసతి గృహం లో విద్యార్థుల అవసరార్ధం, ప ట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, ఏర్పాటు చేస్తున్న కప్ బోర్డ్సు, రు.10,116/-లు అందచేసిన దుగ్గి రామచంద్రరావు కు, ప్రత్యే క ధన్యవాదాలు తెలియ జేశా రు. ఈ వయస్సులో కూడా ప్రజ లకు సమస్యలుంటే, అధికారు ల వద్దకు వెళ్లి,సమస్య పరిష్కా రానికి చేసే కృషి, వారి పట్టుద ల అభినందనీయమన్నారు. దుగ్గి రామచంద్రరావు జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి, చిన్నారు లకు స్వీట్స్ పంపిణీ చేశారు. వసతి గృహంలో చదివి వెళ్లి, హోటల్ మేనేజ్మెంట్ కోర్సులో డిప్లొమా పొంది, వచ్చిన రామ కృష్ణ ను అభినందించి, విద్యా ర్థులకు ప్రేరణగా ఇక్కడికి రావ టం ఆనందం అని అన్నారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి నున్నా శివ ప్రసాద రావు, దోగుపర్తి గుణ శేఖర్, క రణం మురళీకృష్ణ, వేంకటేశ్వ ర్లు, మస్తాన్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి పోలీసు సిఐ, ఎస్ ఐలను కలసిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమనలను సోమవారం నాడు ఎం ఆర్ పి ఎస్ దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయా పోలీసు అధికారులను శాలువా, పూలదండలతో సత్కరించి, తమ శుభా కాంక్షలు తెలియజేశారు సీఐ, ఎస్ ఐ లను కలసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల సురేష్ మాదిగ, నెహెమీయా మాదిగ, ఎలీషా బాబు, అరుణ్ జాన్ ఆందోని, దాసు, కొండయ్య తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ అధికారులు తొలగించిన రోడ్డును మరలా వేసిన పెత్తందారులు -యన్నం సురేష్




**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 26**

రాష్ట్రఎస్సీ కమిషన్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది తొలగించిన రోడ్డును అక్రమముగా మరల దళితుల భూమిలో గుండా రోడ్డు వేశారని, భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళితుడైన యన్నం సురేష్ ఆవేదన చెందారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తను సాగు చేసుకుంటున్న పొలంలో అక్రమంగా అన్యాయంగా ఆదివారం రోడ్డును వేశారని,మొన్ననే కదా మీరు వేసిన రోడ్డును రెవెన్యూ వారు వచ్చి తొలగించారు,మరల రోడ్డు ఎందుకు వేస్తున్నారు అని అడిగిన దళిత కుటుంబానికి చెందిన తండ్రి కొడుకులను కొట్టి కులం పేరుతో దూషించి మరణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేశారని అన్నం సురేష్ తెలిపారు. ఈ మేరకు భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో యన్నం సురేష్ ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.ఇప్పటికైనా పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించి మా పొలంలో గుండా అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించి మా భూమిని మాకు అప్పగించి నాకు,నా కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ కల్పించవలసిందిగా ఫిర్యాదు చేయడం జరిగిందని సురేష్ పేర్కొన్నారు.

# కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయిన ఎస్టీ గృహాలు

**ఎస్టీ గృహాల వారికి అన్ని సదుపాయాలతో త్వరలో పక్కా ఇల్లు నిర్మిస్తామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి**









**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 26:**
బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో లంక కాలువ కట్టమీద ఉన్న తొమ్మిది ఎస్టీ గృహాలు కరెంటు షార్టు సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయాయి. విషయం తెలుసుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగినప్పుడు బాధితులు కూలి పనులకు వెళ్లి ఉన్నందువల ఘటనస్థలిలో ఎవరును లేరని బాధితులు తెలిపారు. ప్రాణ నష్టం జరగలేదు. కలెక్టర్ బాధితులకు వెంటనే నిత్యవసర వస్తువులు భోజన ఏర్పాట్లు చేసి ప్రతి కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కలెక్టర్ ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి 40 వేల రూపాయలు వచ్చే విధంగా ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం తరపున నాలుగు లక్షల రూపాయలతో మౌలిక సదుపాయాలతో కూడిన పక్కా ఇల్లు నిర్మించి అంద చేస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. . కలెక్టర్ వెంట బాపట్ల జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు కర్ల పాలెం ఎమ్మార్వో, ఎస్సై లు ఉన్నారు. వీరు కూడా బాధ్యత కుటుంబాలను పరామర్శించడం జరిగింది.

## డ్రైనేజీ కాలువల పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**కనిగిరి ఆర్సీఇన్చార్జ్జి, పెన్ పవర్, ఆగస్టు 26**
పట్టణంలోని ఓవి రోడ్డులో చేస్తున్న డ్రైనేజీ పూడికతీత పనులను కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కాలువల్లో పేరుకుపోయిన పూడును తీసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని కాలువల్లో ఈపనులు చేపట్టి ఎక్కడ డ్రైనేజీ నీరు కానీ, వర్షపు నీరు కానీ నిలవకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను, దాసరి మురళి, అరుణోదర్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీదలక్ష్మనందాకు డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం



**కావలి పెన్ పవర్ ఆగస్టు 26**
కావలి డివిజన్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ రక్తదాన చైతన్యకర్త, లైఫ్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకావలిశాఖ సర్కన్వీనర్ గా సామాజిక సేవ చేస్తున్న బీద లక్ష్మనందాకు విజయవాడకు చెందిన మదర్ సర్వీసెస్ సొసైటీ రెండో వార్షికోత్సవ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు కళా కేంద్రంలో జాతీయ సేవ పురస్కారం సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు చేతులమీదుగా ఈ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ, నేను అందుకున్న ఈ జాతీయ సేవా పురస్కారం అనేది నాకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్క సేవ బృందంలోని సభ్యుడి కి మరియు రెడ్ క్రాస్ సభ్యులకు చెందుతుందని తెలుపుతూ, అలాగే ఈ సేవ పురస్కారం తనమీదసమాజం గురించిమరింత బాధ్యతలను పెంచుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా తన సేవలు గుర్తించిన విజయవాడ మదర్ సర్వీస్ సొసైటీ సభ్యులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ

**స్వర్గీయ ముత్తుముల విమలమ్మ వర్ధంతి సందర్భంగా చీరలు పంపిణీ.**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు, మండల టిడిపి నేత ముత్తుముల సంజీవరెడ్డి, కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు.**

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 26**
కొమరోలు పట్టణ మాజీ విఆర్ఓ స్వర్గీయ ముత్తుముల కేశవరెడ్డి సతీమణి, మాజీ ఎంపిటిసి సభ్యులు, మండలం తెలుగుదేశం పార్టీ నేత ముత్తుముల సంజీవరెడ్డి మాతృమూర్తి స్వర్గీయ ముత్తుముల విమలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహంలో సోమవారం స్వర్గీయ విమలమ్మ మూడో వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆ సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలు నిర్వహించగా, ఆ కార్యక్రమాలకు ముత్తుముల సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, మండల తెలుగుదేశం పార్టీ పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరై స్వర్గీయ ముత్తుముల విమలమ్మకు నివాళులర్పించారు. ఆ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేద మహిళలకు సంజీవరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు .ఆ మేరకు పెద మహిళలు మాట్లాడుతూ ముత్తుముల విమలమ్మ విశాల హృదయం



కలిగిన గొప్ప మహిళ అని, ఆమె జీవించి ఉన్నంత కాలం పేదల పట్ల ప్రేమానురాగాలను చూపిస్తూ, ఆదరించే వారిని పేర్కొంటూ సంజీవరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్లో శ్రీ కాళహస్తి విద్యార్థులకు మెడల్స్

**కోచ్ కె.ధనుష్కు అభినందనల వెల్లువ**




**పెన్ పవర్ - శ్రీకాళహస్తి,ఆగష్టు 26**
ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్లో శ్రీ కాళహస్తి విద్యార్థులు మెడల్స్ సాధించారు. ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆదివారం కర్ణాటక ఇంటర్నేషనల్ రాష్ట్రంలోని శివమోగ పట్టణం, నెహ్యూర్ ఇండోర్ స్టడియంలో ఘనంగా నిర్వహించారు. కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ శివమోగ సిటీ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో జరుగగా, కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లో చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి చెందిన సింహపురి కరాటే అకాడమీ కోచ్ కె.ధనుష్ ఆధ్వర్యంలో 5 మెడల్స్ సంపాదించారు. ఎం.ప్రఖ్యాత 25 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొందింది. 35 కేజీల క్లారీస్ కేజీల గోల్డ్ మెడల్, 28 కేజీల నమస్వీ గోల్డ్ మెడల్, అలాగే 27కేజీల కుశాంత్కుమార్ సిల్వర్ మెడల్, 21 కేజీల విభాగంలో తన్వి శ్రీ సిల్వర్ మెడల్ గెలుపొందారు. గెలు పొందిన విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ పిఎర్రే మార్లే ఫ్రమ్ యుఎస్ఏ మీదుగా మెడల్స్ అందజేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను అభినందనలు తెలియజేసి మరిన్ని మెడల్స్ గెలుపొందాలని ఆకాంక్షించారు. సింహపురి కరాటి అకాడమీ ఆధ్వర్యంలో ఎక్కడ పోటీల్లో పాల్గొన్నా కచ్చితంగా విద్యార్థులు మెడల్స్ గెలుపొందుతున్నారు. శ్రీ కాళహస్తి మండలానికి కాకుండా చిత్తూరు జిల్లాకే సింహపురి కరాటి అకాడమీ విద్యార్థులు మంచి పేరు తీసుకొస్తున్నారని అక్కడున్న ప్రజలు కొనియాడుతున్నారు. అలాగే కోచ్ ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. మన విద్యార్థులు రాష్ట్రంలో కాకుండా దేశంలోనే అన్ని పోటీల్లో పాల్గొని మంచి మెడల్స్ సంపాదించాలని పట్టణ పుర ప్రజలు, పలువురు ప్రముఖులు అందరూ ఆకాంక్షించారు.

# కొమరోలు ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సాయి గీతా మందిరంలో ఆలయ నిర్వాహకులు బండి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పూజా,ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**కార్యక్రమాలకు హాజరైన ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు**

**సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహణ- విజేతలకు బహుమతులు**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 26**
కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొమరోలు మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కొమరోలు నుంచి పురుషోత్తముని పల్లికి వెళ్లే దారిలో వెలసిన సాయి గీతా మందిరంలో మందిర వ్యవస్థాపకులు, నిర్వాహకులు, ధర్మకర్త బండి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆ సందర్భంగా పూజా కార్యక్రమాలకు హాజరైన పలువురు ఆధ్యాత్మికవేత్తలు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను, గీతోపదేశం ను వివరిస్తూ ఉపన్యసించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి పూజా కార్యక్రమంలో ప్రారంభమయ్యాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను తిలకించారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు .సాయంత్రం ఉట్టి కొట్టడం ,తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆ పోటీలలోని విజేతలకు బహుమతులు పంపిణీ చేసి అభినందించారు. కాగా సాయంత్రం పట్టణంలో శ్రీకృష్ణుని చిత్రపటంతో అలంకరించిన రథంతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా భక్తులు కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకోగా, భక్తులకు దైవ ప్రసాదం పంపిణీ చేశారు .కాగా కొమరోలు లోని శిరిడి సాయిబాబా ఆలయం ,వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం తోపాటు మండలంలోని పలు ఆలయాల్లో శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**
గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రాధా కృష్ణుని కళ్యాణ మహోత్సవం కన్నులపండువుగా అంగరంగ వైభవంగా వేదపండితులు నిర్వహించారు. ఈ వేడుకలకు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గోని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యున్నీ ఆలయ కమిటీ సభ్యులు పూలమాల శాలువాలతో ఘన స్వాగతం పలికారు వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా ముత్తు ముల మాట్లాడుతూ ఈ సృష్టిలో ఏకైక గ్రంథం భగవద్గీత అని'మనిషి మనుగడ కోసం వారి జీవన విధానం మెరుగుపరచడానికి శ్రీ కృష్ణ భాగవానుడే స్వయంగా భగవద్గీత ను మనకు అందించారని దాన్ని ఆచరించి పునీతులం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 26**
కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డా,,నూకసాని బాలాజీ, టిడిపి ఇంచార్జ్ డా,,గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గ టిడిపి యువనాయకులు డా,, కడియాల లలిత్ సాగర్ , జబర్దస్త్ యాక్టర్ నేమిలి రాజు తదితరులు ఉన్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. డా,,లక్ష్మీ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు. ఆ శ్రీకృష్ణ భగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మన సారా కోరుకుంటున్నాను. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా, కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని టిడిపి - జనసేన - బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## అత్యంత ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పలమనేరు ఆగస్టు 26 (పెన్ పవర్)**
త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి మరియు ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో సోమవారం పట్టణం నందు అత్యంత ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా బసవన్న గుడివద్ద శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో శ్రీకృష్ణుడు కొలువుదీరిన ప్రాంతం నుండి బసవన్నకట్ట వీధి, బజారువీధి కొత్తపేట మరియు పాతపేట మీదుగా జవిలివీధికు ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో గ్రామస్థులు అధికసంఖ్యలో విచ్చేసి దైవదర్శనం చేసుకుని ఊరేగింపులో పాల్గొన్నారు.నియోజకవర్గ ప్రజలతో బాటు అలాగే వి.కోట,కుప్పం, బంగారుపాళ్యం,కోలార్ నుండికూడా భక్తులు వచ్చారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి- ఇందూ జ్ఞానవేదిక పలమనేరు కమిటీ అధ్యక్షులు భాస్కర్,సభ్యులు జ్యోతి,వింధ్య,జీవ రత్న,సరళ ,హేమంత్, రెడ్డెమ్మ, బాలాజీ,అశోక్ బాబు,కృష్ణ,వాణీశ్రీ,రేఖ కళ్యాణి తదితర సభ్యులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## శ్రీకిష్ణ అష్టమి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ శ్రీనివాసరావు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 26**

ప్రముఖ చారిత్రాత్మక ప్రదేశం అయినా కొండవీడు కోట సమీపంలోని చెంఘీజ్ ఖాన్ పేట గ్రామంలోని నవనీత బాలకృష్ణ స్వామి ఆలయములో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఏటా ఘనంగా నిర్వహిస్తారు.నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయ చరిత్రను తెలుసుకొని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో చెన్నుపల్లి శివయ్య, ప్రధాన అర్చకులు పర్చూరి సత్యనారాయణ చార్యులు, ఆలయ ధర్మకర్తలు, ఘన స్వాగతం పలికారు. ఎస్పీ వెంట రూరల్ సీఐ సుబ్బానాయుడు, ఎస్ఐ వి. బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## యూనివర్సిటీ డీన్ సోమశేఖర్‌ను కలసిన మద్దుల శ్రీనివాసులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ జి సోమశేఖర్ ను సోమవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా సోమశేఖర్‌ను మద్దుల శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి, తమ అభినందనలు తెలియజేశారు. యూనివర్సిటీ డీన్ సోమశేఖర్ ను కలసిన వారిలో శ్రీనివాసులు తోపాటు వీరి శెట్టి కళాశాల డైరెక్టర్ వి కృష్ణంరాజు, ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంట సాయి సురేష్, బెల్లంకొండ కళాశాల అధ్యాపకులు పి లక్ష్మీ దీపక్ తదితరులు కూడా ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**చీరాల, ఆగస్టు 26,పెన్ పవర్**

భారతీయ జనతా పార్టీ చీరాల శాఖ ఆధ్వర్యంలో, భార తరత్న, సేవామూర్తి మదర్ థెరి స్సా జన్మదిన వేడుకలను, అ త్యంత ఘనంగా నిర్వహించా రు. చీరాల తహసిల్దార్ కార్యా లయం ఎదుట ఉన్న, మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమా లలు వేసి, ఘనంగా నివాళుల ర్పించారు.కేక్ కట్ చేసి,అందరి కి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చేసిన సేవలను వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ చీరాల అసెం బ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తడవర్తి చంద్ర, బిజెపి సీనియర్ నాయకులు మేడికొండ భరణీ రావు, మువ్వల రామచంద్రరా వు తదితరులు, బిజెపి నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవ పట్ల తిరుగులేని నిబద్ధత ఆమె సొంతం

### ప్రత్తిపాటి విజయంలో కీలకభూమిక .. -ఆమెంటే ప్రజలకు భరోసా

### జనం మెచ్చిన నేత ప్రత్తిపాటి వెంకటకుమారికి జన్మదిన శుభాకాంక్షలు









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 26**

రెండున్నర దశాబ్దాలుగా చిలకలూరిపేట నియోజక వర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు పార్టీలకు అతీతంగా సేవే పరమావధిగా ప్రజలకు సేవలందిస్తు అజాత శత్రువుగా కీర్తి ప్రతిష్టలు ఇనుముడింప చేసుకొని నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెరగని అభిమానాన్ని సుస్థిరం చేసుకున్న పత్తిపాటి పుల్లారావు బాటలోనే ఆయన సతీమణి వెంకట కుమారి కూడా మహిళ అంటే కుటుంబంలో ఒక తల్లి, ఒక చెల్లి, ఒక కూతురు మాత్రమే కాదు... సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, సాంకేతిక రంగాలలో తనదైన ముద్ర వేసుకుంటూ దూసుకెళుతున్న ఒక చాంపియన్. అవును ప్రతి మహిళ తన సామర్థ్యాలను గుర్తించి ఆకాశమే హద్దుగా ఎదిగితే అసాధ్యాలను సుసాధ్యం చేయగలదు. ఇదే విషయాన్ని నిరూపిస్తున్నారు రాష్ట్ర మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి. చెరగని చిరునవ్వు.. చెదరని ఆత్మవిశ్వాసం... ఆత్మీయ పలకరింపు. ఆమె సొంతం. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఆమె సుపరిచితురాలు. ఈ రోజు ఆమె జన్మదినం జరుపుకుంటున్నారు. నియోజకవర్గం నలుమూలల అభిమానులు సంబరాలు చేసుకుంటూ.. ప్రత్తిపాటి వెంకటకుమారిని ప్రతి ఇంట్లో తమ అడపడుచుగా గుర్తించి గౌరవిస్తున్నారు.

**ఆమెంటే ప్రజలకు భరోసా...:** చిలకలూరిపేట ప్రజలకు ప్రత్తిపాటి వెంకట కుమారి అంటే ఓ భరోసా.. ఎటువంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని విశ్వాసం. టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు రాష్ట్ర వ్యాప్త పర్యటనల్లో బిజీబిజీగా గడిపే సమయంలో ప్రత్తిపాటి వెంకటకుమారే నియోజకవర్గ ప్రజలకు అపన్న హస్తం అందిస్తుంటారు. తానున్నాంటూ భరోసా కల్పిస్తుంటారు. ఇది ప్రత్తిపాటి పుల్లారావు అధికారంలో ఉన్నప్పుడే కాదు... అధికారంలో లేని సమయంలోనూ ఆమె నివాసం వచ్చి పోయే వారితో నిత్య కళ్యాణంగా కొనసాగుతునే ఉంటుంది. తమ ఇంట్లో మనిషిగా, ఇంటి పడుచుగా బాధలు అలకించే తల్లిగా కార్యకర్తలు, ప్రజలు సమస్యలు చెప్పుకుంటారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు ఎవరో అమెకు తెలుసు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేశారో , ఎవరు నష్టపోయారో... ఎవరు లబ్ది పొందారో ప్రత్తిపాటి వెంకటకుమారికి తెలుసు. అందుకే నిజాయితీగా పార్టీ కోసం పనిచేశారో వారికి ఆమె సమక్షంలో గుర్తింపు లభిస్తుంది.

**ప్రత్తిపాటి విజయంలో కీలకభూమిక ...:** ప్రతి ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గెలుపులో ఆయన సహధర్మచారినిగా వెంకటకుమారి కీలకభూమిక పోషిస్తుంటారు. ముఖ్యంగా మహిళల్లో చొచ్చుకుపోగల నేర్పు.. వారి సమస్యలపై అవగాహన, వాటిని పరిష్కరించటానికి చొరవ చూపడంతో ఆమె ఎక్కడికి వెళ్లినా వేలాది మంది ఆమె అడుగులో అడుగులు వేస్తూ అనుసరిస్తారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి వెంకటకుమారి నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెను సైతం సందర్శిస్తారు. వారిలో ఒకరై మమేకమౌతారు. వారి సమస్యలు విని, పరిష్కారాలు అన్వేషిస్తారు. తమకు మద్దతు పలకమని అడగటమే కాదు.. ఎందుకు పలకాలో వివరిస్తారు. అందుకే ఆమె ఎన్నికల ప్రచారానికి వస్తుంటే పార్టీలకు అతీంగా వెంకటకుమారిని అనుసరిస్తారు.

**జనం మెచ్చిన నేతకు జన్మదిన శుభాకాంక్షలు...:** ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తున్న ప్రజా సేవకులు ప్రత్తిపాటి వెంకటకుమారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి నేటి తరానికి ఆమె స్ఫూర్తి దాయకం. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో, ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూన్నారు.

## ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి...

### ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 26**

సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ మహానగరంలో జరుగుతున్న ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకులతో కలసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జాతీయ సమ్మెళానాలకు చిలకలూరిపేట ఏఐటీయూసీ తరుపున రూ. 10వేలను కాసా రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక బడా కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రుణాలను మాఫీ చేశారన్నారని, దేశ సంపద కొందరు కార్పొరేట్ల చేతుల్లోనే ఉందన్నారు. కష్టజీవులు సంపదను సృష్టిస్తే, కార్పొరేట్ శక్తులు లక్షల కోట్లు కూడబెట్టుకుంటున్నాయని మండి పడ్డారు. . విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడైనా ఎన్డీఏ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి....4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిన బీజేపీ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ స్కీం ఉద్యోగులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని సంఘం పెట్టుకునే హక్కు తిరస్కరించబడిందన్నారు. సమ్మె హక్కు కాలు రాయబడిందని . దేశీ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా ఆధునిక దేవాలయాలుగా కీర్తించబడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ధ్వంసం చేస్తున్నారని, ప్రైవేట్ కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలకు వీటిని అప్పగిస్తున్నారని విమర్శించారు. బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ టెలికం రైల్వే అన్నిటిలో విదేశీయ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నారని ఇలాంటి తరుణంలో కార్మికులు సంఘటితరంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు పేలూరి రామారావు, తాపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసా సాంబయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు తూబాటి సుభాని, మోటార్ రీ వైండింగ్ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్, సీపీఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆగివున్న లారీలో డీజిల్ దొంగతనం






**పలమనేరు ఆగస్టు 26 (పెన్ పవర్)**

పలమనేరు పట్టణ సమీపం బెంగళూరు – తిరుపతి జాతీయ రహదారి గాంధీనగర్ వద్ద ఆదివారం రాత్రి ఆపివుంచిన ఓలారీలో డీజిల్ దొంగతనం జరిగింది. ఈ మేరకు లారీ డ్రైవర్ సంతోష్ మాట్లాడుతూ..లారీలో తిరుపతి ప్రాంతం నుండీ టైల్స్ లోడ్ చేసుకొని వస్తూ విశ్రాంతి తీసుకోవడానికి పట్టణ సమీపంలోని గాంధీ నగర్ బస్టాప్ వద్ద నిలిపి ఉంచగా గుర్తుతెలియని దుండగులు పైప్ కత్తిరించి సుమారు 200లీటర్లు డీజిల్ దొంగిలించారన్నారు.దీంతో లారీ ఓనర్ దినేష్ కు సమాచారం అందించగా సోమవారం ఉదయం మెకానిక్ సాయంతో తిరిగి లారీ బెంగళూరుకు వెళ్ళినట్లు ఆయన వివరించారు.దీనిపై పలమనేరు పోలీసులకు కూడా పిర్యాదు చేయనున్నట్లు భాదితులు దినేష్ తెలిపారు.

# గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 26**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమారావు యశ్వంత్ అంబేద్కర్ స్థాపించిన గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ సభ్యత్వ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు తెలియజేశారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ సభ్యత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఉత్సాహంతో సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.సోమవారం ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామానికి చెందిన సుధర్సి. పోతురాజు 2500% రూపాయలు చెల్లించి గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ లో జీవితకాలపు సభ్యత్వం తీసుకుని అంబేద్కర్ మీద ఉన్న అభిమానం చాటుకున్నారని తెలిపారు.చాకిచెర్ల గ్రామంలోమరి కొంతమంది సభ్యత్వం తీసుకున్నారని అన్నారు.ప్రజల చేత,ప్రజల కొరకు ఎన్నుకోబడిన నాయకులు దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పక్కనపెట్టి, స్వలాభం కోసం పనిచేస్తున్న నాయకుల భరతం పట్టి,ప్రజా సమస్యలపై,దేశ భవిష్యత్తును ఉన్నత స్థితిలో ఉంచాలన్న ఉద్దేశంతో భీమారావు యశ్వంత్ అంబేద్కర్ పార్టీని స్థాపించారని అన్నారు.గ్రామాల్లో ఆయన మీద చూపిస్తున్న అభిమానం వెల కట్టలేనిదని వారికి గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ తరపున ప్రత్యేక జైభీమ్ లు తెలియజేస్తున్నామని,డాక్టర్ దాసరి చెన్నకేశవులు తెలియజేశారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా గ్లోబల్ రిపబ్లిక్ పార్టీలో సభ్యత్వం తీసుకునేందుకు రాష్ట్ర ప్రజలంతా ఉత్సాహం చూపుతున్నారని, రాబోయే 2029 ఎన్నికలలో అధికారం లోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో దేశంలో అధికార0 చేపట్టడం ఖాయమని తెలిపారు. స్వప్రయోజనాలు వదిలేసి ప్రజా సమస్యలపై పాటుపడతామని, డాక్టర్ దాసరి చెన్నకేశవులు తెలియజేశారు.



## 123 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని దోచుకున్న

# ఇంకా దాహంతీరలేదా...?

### జాతీయ జెండాకు సెల్యూట్ చేయకుండా అవమానించడం

### ఎంత వరకు సమంజసం... తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజం...






**కావలి, పెన్ పవర్, ఆగస్ట్ 26**

కావలి పట్టణంలో 123 ఎకాల ప్రభుత్వ భూమిని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు ఆక్రమించి లేఅవుట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది ఎవరో కావలి నియోజకవర్గం ప్రజలకు మరియు రాష్ట్రంలో కూడా కావలి పట్టణం పేరు మారుమోగి పోయిందిఅని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి నాయకులమీద ధ్వజమెత్తారు. సోమవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవరవిచంద్ర, దావులూరు దేవకుమార్, దేవరకొండ శ్రీను మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు 123 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం నిజం కాదని తేలితే బహిరంగంగా క్షమాపణకు సిద్ధంగా ఉన్నామని ఈ సమావేశంలో తెలిపారు. జాతీయ జెండాను పరిశీలించడానికి మరియు సెల్ఫీ తీసుకోవడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి కనీసం జాతీయ జెండాకుసెల్యూట్ చేయకపోవడం దేశాన్ని అవమానించడం ఒక మాజీ ఎమ్మెల్యే పరిస్థితి. పైలాన్ కూల్చిన చోటే పైలాన్ నిర్మించాలి అని తెలిపిజాతీయ జెండాను ఎందుకు నియమించారఅని అవమానపరిచిన మాజీ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇంటి ముందు రోడ్డు కూడా వేసుకోలేక మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు మాత్రం అన్ని పనులు వెంటనే పూర్తి చేయాలని చెప్పడం సిగ్గుచేటని తెలిపారు. కావలి ఎమ్మెల్యేకు సంబంధించిన క్వారీనిసీజ్చేసి 143 కోట్ల రూపాయల జరిమానావిధిస్తే మీ వైసిపి ప్రభుత్వ హయాంలోనే కోర్టు కొట్టి వేయడం జరిగిందని తెలిపారు. పైలాన్ ధ్వంసం చేసిన చేసిన కేసును తిరిగి ఆ కేసును తెరవడం జరిగిందని, త్వరలోనే దోషులను పట్టుకొని జైలుకు పంపేరోజులు త్వరలో ముందు ఉన్నాయని తెలిపారు. కావలి పట్టణ విలేకరులపై దాడులు చేసిన సాంస్కృతి వైసిపిదని తెలిపారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, తను ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, సొంత నిధులు సైతం లెక్కచేయకుండా వెచ్చించి పనులు చేయిస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అనుచర వర్గం చేసిన తుగ్లకపాలన వలన 30,948 మెజార్టీ కావ్య ఘనవిజయం సాధించడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అనుచర వర్గం దాడులను చేసిన దోపిడీలను ఇప్పటికైనా తెలుసుకోవాలని వారు హితవు పలికారు. తుమ్మలపెంట రోడ్డును సెప్టెంబర్ 1వ తేదీన శంకుస్థాపన జరిగి తీరుతుందని ఎమ్మెల్యే కావ్య ఒక ఛాలెంజ్ గా తీసుకుంటున్నారని,గత వైసిపి ప్రభుత్వం లో వేసిన టెండర్ సంబంధించిన కాంట్రాక్టర్ ఇప్పుడు పనులు మొదలు పెట్టబోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పనులు చేయడానికి భయపడిన కాంట్రాక్టర్లు ఇప్పుడు పనులు చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామం. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కాంట్రాక్టర్లకు నమ్మకం కలిగించారుకాబట్టే వారు ప్రారంభించడానికి శ్రీకారం చుట్టారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ని కావలి వైసిపి ఇన్చార్జిగా తొలగిస్తారని భయంతో హడావుడి గా పాత్రికేయుల సమావేశం పెట్టడం జరిగిందన్నారు. కావలి పట్టణాన్ని గంజాయిహబ్ గా మార్చిన ఘనత కూడా మాజీ ఎమ్మెల్యే అని విమర్శించారు. నకిలీ మద్యంతో ప్రాణాలు కలిపి ఉన్న వ్యక్తి అని తెలిపారు. రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి దోచేస్తే కావలిని ప్రతాపరెడ్డి మింగేసారని విమర్శలు చేశారు. అధికారులు ఇంకా మీమత్తులోనే ఉన్నారని వారు బయటకువెళ్తే ఇంకా మీఅక్రమాలు పాపాలు బయటికి వస్తాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తన ఇంటిముందు ఆక్రమించిన స్థలం ప్రభుత్వానికి ఇస్తే ఆ ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు మహనీయుల చిత్రపటాలను పెట్టడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే పైలాన్ ను ఒక మంచి ప్రదేశంలో నిర్మించబోతున్నామని తెలిపారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన కావ్య కృష్ణారెడ్డి ప్రభుత్వ నిబంధనల ప్రకారమే లేఔట్లు వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆయన స్థలం మాత్రమే కొని ఉన్నారని దానికి మీడియేషన్ చేసిన మీకు కమిషన్ ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ఎలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయలేదని వారు తెలిపారు. దామవరం ఎయిర్పోర్ట్ , రామాయపట్నం పట్నంపోర్ట్, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్,పరిశ్రమలతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కావలిని కనకపట్నం చేయబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లు శ్రీనివాసులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోదుగంటి అలేఖ్య, డాక్టర్ ఏగురి చంద్రశేఖర్, తోట వెంకటేశ్వర్లు ,కావేటి చిన్నకోటయ్య ఖాదర్బాషా ,రహీం, కోటారమేష్, ఇంగుటూరు మాల్యాద్రి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 26**

ప్రపంచ మానవాళికి మార్గదర్శి శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన భగవద్గీత అని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు.సోమవారం వెల్లటూరులోని గీతా మందిరంలో ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం,అష్టమి నాడు అర్ధరాత్రి శ్రీకృష్ణ పరమాత్మ జన్మించా రని,పుట్టినప్పుడు వసుదేవునకు నదిలో దారి ఇచ్చి నందగోకులం లోనున్న యశోదమ్మ దగ్గర కు చేర్చారు.విషం పాలు ఇవ్వటానికి వచ్చిన పోతన అనే రాక్షసిని సంహారం చేశారన్నారు. ఆటలాడుతున్న బాల్య స్నేహితులు కృష్ణయ్య మన్ను తిన్నాడని తల్లికి చెప్పటంతో, మన్ను తిన్నావని కోపగించిన తల్లికి నోటి లోపద్నాలుగు లోకాలను చూపించిన మహానుభావుడు శ్రీకృష్ణుడని తెలిపారు. కంససంహారం,కాళీయ మర్దనం,చిటికెన వ్రేలు తో గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తి,రాళ్ళ వర్షం నుండి గోవులను, గోప బాలుర ను రక్షించారని పేర్కొన్నారు.ఇలా అనేక లీలలు చూపించి కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునిని ద్వారా ప్రపంచానికి భగవద్గీత అందించిన శ్రీకృష్ణుడు భగవానుడని శంకర్రావు అన్నారు. అనంతరం గీతా మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించి అనంతరం, స్వామివారి రథోత్సవాన్ని గ్రామపు రవీధుల్లోనిర్వహించారు.

## గ్రామగ్రామాన ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### కృష్ణుని వేషధారణలో చిన్నారులు





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 26**

మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కృష్ణ భగవానునిని వివిధ రకాల పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా గృహాలలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు కృష్ణ భగవానుని, గోపిక ల వేషధారణ వేశారు. అదే విధంగా మండలంలోని పాజర్ల, చెమిడితపాడు, ఏలూరుపాడు, మోచర్ల, రాజుపాలెం, గుడ్లూరు తదితర గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉత్సహంగా జరిగాయి. తొలుత గ్రామాలలో శ్రీకృష్ణుని బొమ్మలను, చిత్రపటాలను పూలమాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం జరుపగా, అధిక సంఖ్యలో యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణుని విగ్రహాన్ని ట్రాక్టర్ల మీద అలంకరించి గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించినారు. ఈ సంధర్భంగా యువకులు ఉత్సహంగా నాట్యాలు చేయగా, పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఊరేగింపు సంధర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎక్కువ ప్రాధాన్యత ఉన్న యాదవ సామాజిక వర్గం మరియు ఇతరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 22వ రోజుకు చేరిన శ్రావణమాస పూజలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 26**

శ్రావణ మాస పర్వదినముల సందర్భంగా 22వ రోజై న సోమవారం పారాయణా కార్యక్రమం అద్దేపల్లి వాస్తవ్యులు మద్దుల చంద్రకిషోర్-ధర్మపత్ని నళిని గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మం గొప్పదని. ధర్మాన్ని ఆచరించే వారిని ధర్మము యందు అనురక్తిని భగవంతుడు కలిగిస్తాడనితెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలపాటి మాధవి,మద్దుల సీతామహాలక్ష్మి, తూనుగుంట్ల ఝాన్సీ రాణి,మాటూరు గృహలక్ష్మి,తూనుగుంట్ల కన్యాకుమారి, బూర్లె సుజాత,కాళంగి హేమలత,నాగరాజా, సూర్యప్రభ, హేమ పద్మ,కోట అరుణ, ధనలక్ష్మి మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 26**

నూతన ఎస్సై మహేష్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిసిన దోర్నాల మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు సురవరం వీరా రెడ్డి సెలవుతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా సభ్యుడు సయ్యద్ ఖాసీం పీరా, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అంబటి అల్లూ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అల్లంపూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సినర్జిన్ ఫార్మాలో మూడుకి చేరిన మృతుల సంఖ్య

### రూ.కోటి రూపాయలు నష్టపరిహారం అందించినట్లు వెల్లడించిన కలెక్టర్ విజయ కృష్ణన్




**పరవాడ (పెన్ పవర్ )ఆగస్టు 26**

జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్ -3 లో గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల సంఖ్య మూడుకి చేరింది. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా గాయపడిన కార్మికులను ఇండస్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ముగ్గురు కార్మికులు జార్ఖండ్ వాసులుకాగా, ఒకరు విజయనగరం జిల్లాకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రమాదం జరిగిన రోజు చికిత్స పొందుతూ ఒకరు మరణించగా, 22 సంవత్సరాల వయస్సు గల రోయ అంగీరియా చికిత్స పొందుతూ తేదీ 24-8-24 తెల్లవారుజామున మరణించగా, 21 సంవత్సరాల వయస్సు గల లాల్ సింగ్ పుర్తి తేదీ 25-8-24 రాత్రి 8-15 గంటల సమయంలో మరణించారని తెలిపారు. వీరిద్దరూ జార్ఖండ్ వాసులని, వారి కుటుంబ సభ్యులకు, ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను తేదీ 25-8-24న అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా విజయనగరం జిల్లా వాసి 35 సంవత్సరముల వయస్సు గల కె. సూర్యనారాయణ ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 6-50 గంటలకు మరణించారని తెలిపారు. వీరి కుటుంబ సభ్యులకు (తేదీ 27-8-24) కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెక్కును అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.